నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 21, నవంబర్ 2022 16 పేజీలు




2లో...

## నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించిన మంత్రి జగదీష్‌రెడ్డి



# చలి పంజా

రోజు రోజుకూ తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

పగటి ఉష్ణోగ్రతలు కూడా తగ్గుముఖం

జన జీవనానికి ఇబ్బందులు

డిసెంబర్, జనవరి మాసాల్లో మరింత చలి!

నడిగూడెం, ప్రభాతవార్త : రోజు రోజుకూ పెరుగుతున్న చలితో జనం అతలాకుతలమవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు కూడా తగ్గుముఖం పట్టాయి. దీంతో రాత్రి పూట మరింతగా ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రత పెరుగుతుంది. దీంతో జన జీవనానికి ఇబ్బందులు తప్పడం లేదు. ఆదివారం పగటి ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే కేవలం 28 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. నవంబర్ మాసంలోనే ఈ రకమైన పరిస్థితి తలెత్తితే వచ్చే డిసెంబర్, జనవరి మాసాల్లో మరింత చలి తీవ్రమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

2 లో..



2లో...

## కేసీఆర్ రాష్ట్రానికి పట్టిన శని

**రాష్ట్రంలో రాచరిక పాలన**

**మునుగోడు ఉప ఎన్నికలో నైతిక విజయం బిజెపిదే: ఈటల**

కోదాడ రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో రాచరిక పాలన కొనసాగుతుందని మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ టిఆర్ఎస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆదివారం మునగాల మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన అనంతరం కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో బిజెపి జెండా దిమ్మెను ఆవిష్కరించారు. తదుపరి సాతులూరి హనుమంతరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలో నైతిక విజయం బిజెపిదేనన్నారు. వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పోలీసులను అడ్డు పెట్టుకుని చావు తప్పి కన్ను లొట్టబోయినట్లు గెలిచారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటున్నారని తెలంగాణ సాధించిన వారిని ఇబ్బందులకు గురి చేస్తున్న మన రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎక్కడుందన్నారు.



2లో...

## విద్య, వైద్య రంగానికి పెద్ద పీట

ఎమ్మెల్యే సైదిరెడ్డి





## తీరని కాజ్‌వే కష్టాలు

**అన్నదాతలకు తప్పని కన్నీళ్లు పట్టించుకోని పాలకులు**

గుండాల, ప్రభాతవార్త :

గుండాల మండలం తుర్కలాషపురం నుండి వయా బంజర్‌బావి మీదుగా బండకొత్తపల్లి వెళ్లే రహదారి మధ్యలో కాజ్‌వే నిర్మాణంపై బ్రిడ్జి నిర్మానానికి నోచుకోక ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. నేతలు ఎంతో మంది ఓట్లకోసం గ్రామాలకు వచ్చినప్పుడల్లా బ్రిడ్జి నిర్మాణం చేపడతామని ఇస్తున్న హామీలు గత 20 ఏళ్లుగా నీటిమూటలుగానే మిగిలిపోతున్నాయి. ఈ దారి గుండా వెళ్లే 2లో...

## కోతుల.. బీభత్సం

**అధికారులు నివారణ చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు**

2లో...

చిట్యాల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో కోతుల బెడద ఎక్కువైంది. గుట్టలు, అడవుల్లో ఉండే కోతులు అక్కడ సరైన ఆహారం దొరకక ఇళ్ల పైకి గుంపులుగా వస్తున్నాయి. రెప్పపాటులో ఇల్లు, దుకాణాల్లోకి చొరబడి వస్తువులను చిందర వందర చేయడంతో పాటు అందిన కాడికి ఆహార పదార్థాలు, వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. ఎదురించిన వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. దీంతో ప్రజలు చేసేదేమీ లేక ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకుని ఉండిపోతున్నారు.



# చలి పంజా

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ఏడాది అధిక వర్షపాతం నమోదు కావడం కూడా చలి పెరిగేందుకు కారణమంటున్నారు. వర్షాలకు భూగర్భ నీటి మట్టం పెరగడంతో పాటు ప్రాజెక్టుల్లో, చెరువుల్లో, బావుల్లో సైతం నీటి మట్టం పెరిగింది. దీంతో తేమ శాతం కూడా పెరగడంతో చలి అధికమవుతుందంటున్నారు. రాత్రి వేళల్లో ఇళ్లల్లో జనం ఫ్యాన్లు ఆఫ్ చేసి దుప్పట్లను కప్పుకుని పడుకోవాలి ్సన పరిస్థితి నెలకొంది. ఎసిలు, కూలర్లను ఎప్పుడో పక్కన పెట్టారు. హీటర్లను బయటకు తీసి రెండు పూటలా వేడి నీటితో స్నానాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. కార్తీక మాసంలో ప్రజలు ఎక్కువగా చల్లటి నీటితో స్నానం చేస్తారు. చలి తీవ్రతను తట్టుకోలేక వేడి నీళ్లతో స్నానం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క కార్తీక సోమవారం మాత్రం చల్లటి నీళ్లతో స్నానం చేసి ఉపవాసాలుంటూ భక్తిపారవశ్యాన్ని చాటుకుంటున్నారు. ఇంత వరకు నవంబర్ మాసంలో తీవ్రమైన చలిని చూడలేదని పలువురు పేర్కొంటున్నారు. స్వెట్టర్లు, మంకీ క్యాపులను సాయంత్రం 6 గంటలు కాగానే వేసుకుంటున్నారు. ఉదయం 10 గంటల వరకు చలి ప్రభావం ఉండడంతో వాటిని వేసుకోక తప్పడం లేదు. ముఖ్యంగా వృద్దులు చలికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేకువజామున చలి మంటలు వేసుకుని కాపుకుంటున్నారు. పూరి గుడిసెల్లో, రేకుల ఇళ్లల్లో ఉంటున్న వారు మరింత చలిని ఎదుర్కొంటున్నారు. భవనాలలో ఉంటున్న వారికి అంతగా చలి ప్రభావం ఉండకపోవడంతో కొంత మేరకు ఉపశమనం పొందుతున్నారు. రాత్రి 8 అవగానే జనం ఇళ్లకు పరిమితం అవుతున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో ద్విచక్రవాహనాలపై ప్రయాణించే వారి సంఖ్యల తగ్గింది. ముమ్ముందు చలి తీవ్రత అధికమయ్యే అవకాశం ఉన్న నేపధ్యంలో ప్రజలు ఇప్పటి నుండే తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రజలు వణుకుతున్నారు.

# కెసిఆర్ రాష్ట్రానికి పట్టిన శని

(మొదటి పేజీ తరువాయి..)

బిజెపి, టిడిపి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని విమర్శించారు. పోలీస్ యంత్రాంగాన్ని అడ్డు పెట్టుకుని ఎంపీ అరవింద్, తనపై, మునుగోడు బిజెపి అభ్యర్థి, కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. బహుజన నాయకులపై కేసులు పెట్టి రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. ఇన్ని రోజులు స్టేజీల మీద ప్రభుత్వంపై పోరాటం చేసిన కమ్యూనిస్టులు ఇప్పుడు ఎక్కడ పోరాటం చేసు్తన్నారని ఘాటుగా విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయకుంటే సంక్షేమ పథకాలు రావు అని ఎవరైనా అంటే ప్రజలు చెప్పుతో కొట్టాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ ఓడిపోవడం ఖాయమన్నారు. దేశంలో సుస్థిర పాలన అందించే పార్టీ బిజెపి అన్నారు. దేశంలో ఎక ్కడో చనిపోయిన రైతులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సిఎం కెసిఆర్ కళ్ల ముందు జనం చచ్చిపోతుంటే పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదువా అన్నట్లు కెసిఆర్ దళిత బంధు పథకం అందరికీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు మంచి రోజులు రానున్నాయన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, నకిరేకంటి జగన్‌మోహన్‌రావు, ఒర్సు వేళంగిరాజు, వంగవీటి శ్రీనివాసరావు, యాదా రమేష్, వివిధ మండలాల అధ్యక్ష,ార్యదర్శులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించిన మంత్రి జగదీష్‌రెడ్డి

**ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశం**

**పచ్చదనం ఉట్టిపడేలా ప్రాంగణంను తీర్చిదిద్దాలని సూచించిన మంత్రి**



సూర్యాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో 52 కోట్ల తో నిర్మితమవుతున్న నూతన సమీకృత కలెక్టరేట్ సముదాయాన్ని సూర్యాపేట శాసన సభ్యులు , రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పరిశీలించారు. కలెక్టరేట్ ప్రాంగణమంతా కలియతిరిగి పరిశీలించారు. కలెక్టరేట్ భవనంలో వివిధ విభాగాల కోసం ఏర్పాటు చేసిన కార్యాలయాలను మంత్రి పరిశీలించారు.నిర్మాణాలకు సంబంధించి అధికారులకు పలు సూచన లు చేశారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒకే గొడుగు కిందకు జిల్లాలోని అన్ని కార్యాలయాలతో సమీకృత కలెక్టరేట్ భవనాలను నిర్మిస్తున్నారన్నారు. సమీకృత భవనంలో 28 విభాగాల కార్యాలయాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ప్రతి కలెక్టరేట్‌లో మంత్రుల కో సం 'స్టేట్ చాంబర్' ఏర్పాటు చేయాల ని సీఎం ఆదేశించారని తెలిపారు. మంత్రులు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు సమీక్షలు నిర్వహించుకునే ఏర్పాట్లు చేయాలని సూచించారన్నారు. ప్రజల మేలు కోసం ఇంతటి గొప్ప ఆలోచన కేసీఆర్ మాత్రమే చేశారన్నారు. ప్రస్తుతం కలెక్టరేట్ భవన నిర్మాణం పూర్తి కావస్తుండగా భవన ఆధునీకరణ పనులు శర వేగంగా జరుగుతున్నాయి. కలెక్టరేట్ ప్రాంగణం లో మొక్కలు నాటి పచ్చధనం ఉట్టి పడేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు.

# తీరని కాజ్‌వే నిర్మాణ కష్టాలు

(మొదటి పేజీ తరువాయి..)



ప్రయాణికులు యే కొద్దిపాటి వరద నీరు వచ్చినా రవాణా సౌకర్యాలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. దశాబ్దాలు గడుస్తున్నా బంజరు బావి మీదుగా బండకొత్తపల్లి వెళ్లే ప్రజల కష్టాలు మాత్రం తీరడంలేదు. ఇటీవల దంచికొట్టిన బారీ వర్షాలతో తుర్కలాషపురం ఊరచెరువు పొంగి పొర్లడంతో బిక్కేరువాగుపై కాజ్‌వే నిర్మాణం లేకపోవడంతో నెలల తరబడి 20 కిలోమీటర్లు తిరిగి మూగజీవాలను కాపాడుకోవాల్సిన దిస్థితి దాపురించింది. ఈ సమస్య నుంచి తమను ఆదుకోవాలని పార్టీల తారతామ్యం లేకుండా ప్రతీ ఒక్కరూ గ్రామంలోకి వచ్చే స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు నియోజకవర్గ స్థాయిలో నాయకుల వరకు తమ గోస వినిపించుకున్నా కనికరం చూపే నాధుడే కరువయ్యాడని ఆ గ్రామ స్థానికులు కన్నీళ్ల పర్యంతం అయ్యారు. ఇదే విషయంపై ఇటీవల బంజరుబావి, బిక్కేరు వాగుపై కాజ్‌వే నిర్మాణం చేపట్టాలని గ్రామ స్థానికులు ఎంపి, ఎమ్మెల్యేకు అంచనా వ్యయంతో కలిగిన విన్నపాలతో లిఖితపూర్వకంగా గోడు వెళ్లబోసుకున్నారు. నిత్యం ప్రజల కన్నీళ్ల మధ్య ఏళ్ల తరబడి నలిగిపోతున్న ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడానికి పాలకుల నుండి సానుకూల స్పందన కరువైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అరిగోస పడుతున్న అన్నదాతల గోడు శాశ్వత పరిష్కారం కోసం బ్రిడ్జి నిర్మాణానికి సమగ్రమైన నివేదికలతో ప్రభుత్వానికి నివేధికలు పంపించాలని గ్రామ స్థానికులు కోరుకుంటున్నారు.

# కోతుల బీభత్సం

(మొదటి పేజీ తరువాయి..)

రోడ్ల మీద నడిచి వెళ్లే ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, కూలీ పనులకు వెళ్లే మహిళల చేతుల్లోని సంచులను లాక్కుంటున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే చాలా మంది గాయపడడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుండ్రాంపల్లి, వెలిమినేడు, పిట్టంపల్లి, చిన్నకాపర్తి తదితర గ్రామాల్లో సైతం వీటిని తట్టుకోలేక దుకాణ్దాలకు అడ్డుగా ఇనుప జాలీలు, వలలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక్కో గ్రామంలో వందకు పైగా కోతులు ఉన్నాయంటే పరిస్థితి ఎలా అర్థం చేసుకోవచ్చు. ఇక ఇళ్లలో ఏం లభించకపోతే గ్రామాలకు ఆనుకుని ఉన్న పొలాల్లోకి వెళ్లి పంటలను ధ్వంస ం చేస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి కోతుల బెడద నుండి తమను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**దుకాణాల్లో చొరబడి సామాన్లు ఎత్తుకెళ్తున్నాయి: బొబ్బల మల్లారెడ్డి, కిరాణ దుకాణ యజమాని, గుండ్రాంపల్లి**



మా గ్రామంలో కోతులు వందల సంఖ్యలో ఉన్నాయి. ఇళ్లు, దుకాణాల్లోకి చొరబడి చేతికందినవి ఎత్తు కెళ్తున్నాయి. వెళ్లగొట్టడానికి ప్రయత్నిస్తే మాపై దాడి చేస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది గాయపడ్డారు. కోతుల బెడద లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలి.

**తగిన చర్యలు తీసుకుంటాం: కొలను సునీత వెంకటేష్‌గౌడ్, ఎంపిపి చిట్యాల**



గ్రామాల్లో కోతుల బెడద ఎక్కువగా ఉన్న విషయం వాస్తవమే. త్వరలో అటవీశాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాం.

# విద్య, వైద్య రంగానికి పెద్ద పీట

నేరేడుచర్లటౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబాటుకు గురైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యరంగానికి పెద్ద పీటవేస్తుందని హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరి ధిలోని ఎ-1 ఫంక్షన్‌హాల్‌లో నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి టిఎస్ యుటిఎఫ్ మండల శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన టిఎస్ యుటిఎఫ్ 4వ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రా ష్ట్ర ప్రభుత ్వం మన ఊరు, మన బడి కార ్యక్రమం ద్వారా విద్యాలయాలను అబివృద్ధి చేస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సమస్యలపై చిన్న ఫోన్ కాల్ చేసినా, తన దృష్టికి తెచ్చినా సందర్శించి సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గతంలో 200 గురుకులపాఠశాలలు ఉండగా, గత 8 సంవత్స రాలలో 1650 గురుకుల పాఠశాలలను ప్రభుత్వం ప్రారంభించి ఒక్కొక్క విద్యార్థిపై రూ.1.05 లక్షలను ఖర్చు చేస్తుం దన్నారు. ప్రభుత్వ అభివృద్ధి నిధులతోపాటు స్థానిక దాతల సహకారంతో ఉపాధ్యాయులు అభివృద్ధిలోకి తీసుకు రావాలన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న పలువురు ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు పాఠశాలల్లో విద్యనభ్యసించిన వారేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉపాధ్యా యులు వృత్తి పట్ల నియమ నిబద్ధతతో పని చేస్తూ విద్యార్థుల అభిప్రాయాలకు అనుగుణంగా ఆయా రంగాలలో తీర్చిదిద్ధి ఉజ ్వల భవిష్యత్‌కు దోహదపడాలన్నారు. టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.జం గయ్య మాట్లాడుతూ బడ్జెట్‌లో విద్యా రంగానికి కేటాయింపులు పెంచాలని, నూతన జాతీయ విద్యావిధానం 2020ను రద్దు చేయాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మొదట టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి వద్ద నుండి జిల్లా మహాసభలు జరిగే ఏ-1 ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా తరలి వచ్చారు. ఈ సమావేశానికి టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ ్యక్షుడు ఎస్.అనిల్‌కుమార్ అధ ్యక్షత వహించగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.రవీందర్, సామాజిక ఆర్థిక విశ్లేషకులు డా.అందె సత ్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమయ్య, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శేఖర్‌రెడ్డి, జి.నాగమణి, ఆహ్వానసంఘం అధ్యక్షులు నాగండ్ల నర్సింహారావు, రాష్ట్ర నాయకులు సిహెచ్.రాములు, ఎన్.రాజశే ఖర్‌రెడ్డి, జి.నాగమణి, నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చం దమళ్ల జయబాబు, వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండల శాఖ అధ్యక్షుడు వై.కృష్ణయ్య, ఆర్.శీనయ్య, వై.సైదిరెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు, నల్లగొండ టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. వెంకటేశం, గుండా భిక్షపతి, జిలకర రామస్వామి, మల్లపు సాంబయ్య, శ్రీనివాసరెడ్డి, పారేపల్లి శేఖర్‌రావు, అరుణ భారతి, వెంకటయ్య, యాకయ్య, ధనమూర్తి, క్రాంతికుమార్, చత్రునాయక్, అలక సరిత, కొదమగుండ్ల సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మద్యం వ్యాపారులు

**విలువైన మద్యాన్ని కల్తీ చేస్తున్న అక్రమార్కులు**

**ధనార్జనే ధ్యేయంగా వ్యాపారం సాగిస్తున్న వైనం**

**చోద్యం చూస్తున్న సంబందిత అధికారులు**



రామన్నపేట, నవంబరు20 ప్రభాతవార్త

అక్రమార్జనే ధ్యేయంగా ఇక్కడి మద్యం వ్యాపారులు వ్యవహరిస్తున్న తీరుతో వినియోగదారులను నిలువనా దోపిడి చేస్తుండటం పరిపాటిగా మారింది. మండల కేంద్రంలో నాలుగు వైన్స్ దుకాణాలు ఉండగా మండల వ్యాప్తాంగా ప్రతీ గ్రామంలో సుమారు పది నుండి పదిహేను వరకు బెల్టుషాపులు నడుస్తున్నాయి. ఏకంగా మండల కేంద్రంలో సుమారు ఇరవై వరకు బెల్టుషాపులు నడుస్తున్నా కనీసం సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరం. కాగా విలువైన మద్యం బాటిల్ల నుండి మద్యాన్ని తీసి తక్కువధర అయిన మద్యాన్ని వాటిల్లో నింపి వైన్స్ వ్యాపారులు అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని, వినియోగదారులు పలుమార్లు సంబంధిత అధికార్లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు మద్య ప్రియులు ఆరోపిస్తున్నారు. ఇదే కాకుండా బెల్టుషాపులకు భారీ ఎత్తున ఆటోలలో మద్యాన్ని తరలిస్తుండటం పరిపాటిగా మారిందని, బాహాటంగా ఇలాంటి అక్రమ వ్యాపారం జరుగుతున్నా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటం పట్ల పలువురు మద్యం ప్రియులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ మద్యం దుఖాణాలు భువనగిరి-చిట్యాల మీదుగా వెళ్ళే ప్రధాన రహదారిపై ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొండటంతో పాటుగా సమీపంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులు ఈ మద్యం దుఖానాలతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థినీ, విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స ంబందిత ఉన్నతాదికారులు వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.

# క్రీడాకారులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

### రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ ముగింపు పోటీల్లో ఎమ్మెల్యే చిరుమర్తి

*నకిరేకల్, నవంబర్ 20 ప్రభాతవార్త*

క్రీడాకారులు విద్యతోపాటు క్రీడల్లో రాణించి, పుట్టిన గడ్డకు తల్లిదండ్రులకు, మన రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మండలంలోని మంగళపల్లిలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి 51వ సీనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ ఆటల పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో క్రీడలకు, క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజక వర్గంలో ఒక స్టేడియం నిర్మిస్తున్నారని, ఆటలు, ఆటల పోటీలు క్రీడాస్ఫూర్తిని పెంచుతాయని, ఆటల పోటీల్లో గెలుపు, ఓటములు సహజమని, వాటిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ మూడు రోజులు పాటు నిర్వహించిన పోటీల్లో భాగస్వామ్యమైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ కొంత సమయం ఆటల కోసం కేటాయిస్తే ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటారని చెప్పారు. ఈసందర్భంగా మంగళపల్లి ప్రభుత్వ పాఠశాల బృందం ఆధ్వర్యంలో మూడు రోజుల నుంచి నిర్వహించగా, ఈపోటీల్లో తెలంగాణ పది జిల్లాల నుంచి క్రీడాకారులు పోటీ పడ్డారు. ఇందులో విజేతగా వరంగల్ జిల్లా నిలిచింది హైదరాబాద్ జట్టు ద్వితీయ, నల్లగొండ జట్టు తృతీయ, ఖమ్మం జట్టు నాలుగవ స్థానంలో నిలిచాయి. ఈసందర్భంగా రాష్ట్ర స్థాయి సీనియర్ గర్ల్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్, 2022-2023, ఏర్పాట్ల కోసం తన వంతు సాయంగా సొంత నిధులు రూ.1 లక్షను ఎమ్మెల్యే చిరుమర్తి అంద జేశారు. తద నంతరం విజేతలకు ఎమ్మెల్యే గారి చేతులమీదుగా ట్రోఫీని, సర్టిఫికెట్‌లను అంద జేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, జడ్పీటిసి మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందం రెడ్డి, మంగళపల్లి సర్పంచి ,టిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు పాల్గొన్నారు.






# నవజాత శిశువు వైద్యానికి లిటిల్ సోల్జర్స్‌సహాయం

*నకిరేకల్, నవంబర్ 20 ప్రభాతవార్త*

గత 2సం.లుగా చిన్నారుల వైద్యానికి అండగా ఉంటు పెద్ద మనసు చాటుకుంటున్న లిటిల్ సోల్జర్స్ నకిరేకల్‌కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఇద్దరు నవ జాత శిశువులకు వైద్యానికి సాయం అందించి మరోసారి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే మహబూబ్‌నగర్ కి చెందిన విశ్వరూప-రామలింగం దంపతులకి కవల పిల్లలు. 7నెలల లోపే పుట్టడం వల్ల ఒకరికి హార్ట్ ప్రాబ్లం, మరొకరికి రెస్పిరేషన్ ప్రాబ్లం. దీనికిగాను చాలా ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. సికింద్రాబాద్‌లోని రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. వీరు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌ని సంప్రదించగా ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేష్ రెయిన్‌బో హాస్పిటల్ వెళ్లి ఈ రోజు ఉదయం 15000 రూ. వైద్యానికి ఆర్థిక సాయం అందించి గొప్ప మనస్సు చాటుకున్నారు. వీరు కొంతమంది ఒక వాట్సప్ గ్రూప్‌గా ఏర్పడి ప్రతి నెల 200 డొనేట్ చేస్తూ వచ్చిన డబ్బులతో ప్రతి నెల కొందరి చిన్నారుల వైద్యానికి సాయం అందిస్తున్నారు. చిన్నారుల వైద్యానికి అండగా ఉంటున్న ఈ లిటిల్ సోల్జర్స్ వాట్సప్ గ్రూప్‌నీ పుర ప్రముఖులు, ప్రజలు ప్రశంసిస్తున్నారు.



# రైతుల పక్షపాతి ఎమ్మెల్యే చిరుమర్తి

### మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు

*కట్టంగూర్, నవంబర్ 20 ప్రభాతవార్త*

నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ రైతు,ప్రజా సమస్యల ధ్యేయంగా పనిచేస్తూ ముందుకు సాగుతున్న వ్యక్తి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అని టిఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని టిఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెల రోజుల్లో బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు పూర్తి చేసుకోనుండటం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి అవిరాల కృషికి నిదర్శనమన్నారు. అదేవిధంగా మండలంలోని ఐటిపాముల లిఫ్ట్ కొరకుకూడా ఎమ్మెల్యే కృషి ఎంతో అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డిల సహకారంతో నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న మహోన్న వ్యక్తి ఎమ్మెల్యే చిరుమర్తి అన్నారు. ఈసందర్భంగా నియోజకవర్గ రైతుల పక్షాన ఎమ్మెల్యే చిరుమర్తి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపిటిసిల మండల ఫోరం అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జానీపాష, సర్పంచి పనస సైదులు, టిఆర్‌ఎస్ మండలపార్టీ ఉపాధ్యక్షులు బొల్లెద్దు యాదయ్య, నాయకులు పులిగిల్ల వెంకన్న, గాదెపాక కన్నయ్య, శ్రీపాద సత్యనారాయణచారి, ఉపసర్పంచి వెంకన్న, లింగస్వామి, కత్తుల కిరణ్ పాల్గొన్నారు.



# పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చూడాలి

*కట్టంగూర్, నవంబర్ 20 ప్రభాతవార్త*

తెలంగాణ అగ్రి నెట్వర్క్ ఆధ్వర్యంలో కట్టంగూరు ఫార్మర్ ప్రొడ్యూసర్స్ కంపెనీ కార్యాలయం నందు జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో రాష్ట్ర కన్వీనర్ సిర్పంగి శివలింగం మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్నో రకాల సహాయంతో పాటుగా పత్తికి వరికి ఇచ్చే విధంగా అన్ని పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలాగా చూడాలన్నారు. అదేవిధంగా అన్ని కోల్డ్ స్టోరేజీ వ్యవస్థను, గిడ్డంగులను చిన్న సన్నకారు రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రైతు ఉత్పత్తిదారుల కంపెనీలకు వరి కొనుగోలు కేంద్రాలను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్, అగ్రి నెట్ వర్క్ సలహాదారు సోమశేఖర్, నల్గొండ జిల్లా కన్వీనర్ వాడపల్లి రమేష్, ఫార్మసీ ప్రొడ్యూసర్ కంపెనీ అధ్యక్షురాలు చెవుగోని సైదమ్మ, శేఖర్, అనంతరెడ్డి, రాజు పాల్గొన్నారు.



# నిరుపేదలకు వరం సిఎం సహాయనిధి : ఎమ్మెల్యే

*నకిరేకల్, నవంబర్ 20 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలపాలిట వరమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధితులకు సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా నకిరేకల్ మండలానికి చెందిన 26 మంది అనారోగ్య బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ పథకం నుండి మంజూరైన రూ.8.32లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాటాడుతూ అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎంఆర్‌ఎఫ్ పథకం ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నదని. అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బావోజి మణిదత్త మృతి బాధాకరం

*కొండమల్లేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గుడితండా గ్రామానికి చెందిన బావోజి మణిదత్త మృతి బాధకరమని టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ పేర్కొన్నారు. ఆదివారం మణిదత్తు మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో బావోజిగా ప్రజల మన్ననలు పొందిన కారుప్రమాదంలో హఠాత్తుగా మృతి చెందిన బావోజి మణిదత్త మరణం చాలా విచారకరమని అవేదన వ్యక్తం చేశారు. బావోజి అత్మకు శాంతి చేకూరాలని భగవంతుని పార్ధించారు. మణిదత్త కుటుంబసభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం బావోజి మణిదత్త అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచి మధునాయక్, నీటి సంఘం చైర్మన్ శ్రీనునాయక్, టీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నేనావత్ శంకర్‌నాయక్, మాజీ మత్స్యకార సంఘం అధ్యక్షుడు నేనావత్ బాలునాయక్, మాన్య బాబూజీ, బద్దునాయక్, లక్కునాయక్, సేవనాయక్, రావునాయక్, తిమ్మానాయక్, లక్పతినాయక్, సర్దార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం

### టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు

*కట్టంగూర్, నవంబర్ 20 ప్రభాతవార్త*




ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో టిఎస యూటిఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని ఆసంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం జరిగిన మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని, ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఎస యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు నర్రా సరళ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా మండల కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ నూతన అధ్యక్షులుగా ఎన్.రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దేశపాక కృష్ణ, ఉపాధ్యక్షులుగా బుస్సి రాంమోహన్, కె.నాగలక్ష్మి, కోశాధికారిగా పోశం సైదులులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా మండల ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎం.డ.బురానొద్దీన్, మూడు కాంప్లెక్స్‌లకు కన్వీనర్లుగా బెల్లి ఆంజనేయులు, కె.శ్రీనివాసులు, ఎం.సౌజన్యలను, కార్యదర్శులుగా శ్రీనివాసరవి, నాగేశ్వరరావు, మల్లిఖార్జున్, విలసిత, ఎం.ఏ. జబ్బార్‌లను ఎన్నుకున్నారు.

# బహుజనుల హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలి

*భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త :*

బహుజనుల హక్కుల కోసం బహుజనులు సంఘటితంగా పోరాడాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. ఆదివారం పురపాలక కేంద్రంలోని జేవి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన అలైబలై కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బిసి జాతీయ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ కుల వివక్షతను కూకటి వేళ్లతో పెకిలించడానికి బహుజనులంతా ఐఖ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు గోపి, రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్, దాసరి



సంఘం రాష్ట్ర అధ్యక్షులు నకెరెకంటి శ్రీనివాస్, చింతకింది రమేష్, బండిరాల సుశీల, ముసునూరి యాదగిరి, జోగు శ్రీనివాస్, భారత భూషన్, చిట్టిపోలు శ్రీనివాస్, నరేష్, గణేష్, శ్రీనివాస్, గుండ్ల బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నైజాం విముక్త స్వాతంత్ర అమృతోత్సవాల కరపత్రం విడుదల

*భువనగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త :*

నైజాం విముక్త స్వాతంత్ర అమృతోత్స వాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని వివేకానంద నిలయం విద్యానగర్‌లో నగర ఉత్స వ కమిటిని ఎన్నుకున్నారు. కమిటి ప్రకటన కార్యక్రమం కోసం దోతి కన్నయ్యను జిల్లా కన్వీనర్‌గా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వాతంత్రం 13 నెలలు ఆలస్యంగా వచ్చిందని అప్పుడు మన ప్రాంతం అంతా నిజాం దోరల చెరలో ఉండి స్వాతంత్రం కోసం వేలమంది బలిదానం చేశారన్నారు. ఆ చరిత్రను మన పాలకులు, కమ్యూనిస్టులు కలిసి బూటకపు చరిత్రలు సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో తిరునగరి రంగయ్య, విహెచ్‌పి అధ్యక్షులు కేమోజు మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమిటీని ఎన్నికున్నారు. అధ్యక్షులు సాల్వేరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తునికి విజయ్‌కుమార్, కొండా సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా కేమోజు మలి ్లకార్జున చారి, కార్యదర్శులుగా మాటూరి బాలేశ్వర్, నరాల రాములు, వీరమల్ల లక్ష్మయ్య, కోశాధికారిగా గోద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ నెల 24న జరిగే యువ సమ్మేళనంకు సంబంధించి కరపత్రాన్ని ఆవిష్కరించారు.



# ఎమ్మెల్సీ కవితపై తప్పుడు అరోపణలు చేస్తే సహించం

## ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 20:*

ఎమ్మెల్సీ కవితపై బీజేపీ నాయకులు తప్పుడు అరోపణలు చేస్తే సహించడబోమని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ హెచ్చరించారు. అదివారం హాలియాలోని టీఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల మావేశంలో అయన మాట్లాడుతూ కవిత కాంగ్రెస్ పార్టీలో చేరుతుందని ఎంపీ అరవింద్ అనడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యేల కొనోలు విషయంలో అడ్డంగా దొరికినా బీజేపీ నాయకులకు బుద్ది రాలేదన్నారు. ఎనిమిది రాష్ట్రాల్లో అస్థిరపరిచి బీజేపీ ప్రజాస్వామ్యాన్ని కూని చేసి అధికారన్నిన దక్కించుకోవడం సిగ్గుచేటని అయన తీవ్రంగా విమర్శించారు. గవర్నర్ అధికారాన్ని దిఉవర్ని యోగం చేస్తూ బీజేపీకి మద్దతు పలకడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని అన్నారు. సీఎం కేసీఅర్ కుటుంబపై తప్పుడు ప్రాచంర చేస్తు టీఅర్ఎస్ శ్రేణులు ఊరుకోరని అయన హెచ్చరించారు. కాంగ్రెస్ పోరుబాట ఎవరికోసం చేస్తున్నారని, ఎందుకోసం చేస్తున్నారని బడుగుల ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేన విధంగా రాష్ట్రంలో రైతుబంధు, రైతు భీమా, పెన్షన్ వంటి సంక్షేమ పథకాలు అమలుల్లో ఉన్నాయన్నారు. సాగర్ నియోజకవర్గంలో సీఎం కేసీఅర్ ఇచ్చిన హామీలన్నింటిని మంత్రి జగదీశ్వం ్రెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్యే నోముల భగత్ పూర్తి చేస్తున్నారన్నారు. సమావేశంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, రావుల రాంబాబు, నల్లగొండ సుధాకర్, వర్ర వెంకట్‌రెడ్డి, నలల్బ ఓతు వెంకటయ్య, అన్నెపాక శ్రీనివాస్, ప్రసాద్ నాయక్, సాధం సంపత్‌కుమార్, చెరుపల్లి ముత్యాలు, పోషం శ్రీనివాస్‌గౌడ్, సురభి రాంబాబు, పిల్లి అభినయ్‌యాదవ్ పాల్గొన్నారు.



# డాక్టరేట్ పొందిన తొండ వాసి

*తిరుమలగిరి నవంబర్ 20 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామానికి చెందిన పోతరాజు కృష్ణ ఉసా ్మనియా విశ్వవిద్యాలయంలో భౌతిక శాస్త్రంలో ప్రొఫెసర్ సిపి.వర్ధిని పర్యవేక్షణలో సింథాసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ మల్టిఫంక్షన్‌లో ఏరో ఎరోక్ట్రికల్ మెటిరియల్ అనే అంశంపై పరిశోధన చేసి భౌతికశాస్త్రంలో డాక్టరేట్ పొందాడు. డాక్టరేట్ పొందిన కృష్ణకుతిరుమలగిరి మండలంలో పలువురు అభినందనలు తెలిపారు.

# మహాసభలను జయప్రదం చేయాలి

*మోటకొండూర్, నవంబర్ 20 ప్రభాతవార్త :*



గ్రామ పంచాయతీ ఉద్యోగులు మరియు కార్మికుల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఈ నెల 26, 27 తేదిల్లో నిర్వహించే తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభను జయప్రదం చేయాలని ఆ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు, మండల అద్యక్షులు ఆడెపు స్వామి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పరమేష్, రవి, నర్సింహా, అరుణ, యాదమ్మ, మల్లమ్మ, లలిత, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*భూదాన్‌పోచంపల్లి రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త :*

మండలంలోని జలాల్‌పురం గ్రామంలో ఇటీవల మరణించిన కేసారం నర్సింహ కుటుంబానికి ఉపసర ్పంచ్ బైరు బాల్‌రాజు గౌడ్ గ్రామంలోని దాతల సహకారంతో సేకరించిన రూ.49,900 అందజేశారు. ఈ కార్యక్రమంలో బైరు రాజయ్య గౌడ్, పాలకుర్ల కుమార్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, రాజు, యాదగిరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 27 జరిగే రైతు బహిరంగ సభను జయప్రదం చేయాలి: నాగిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 20:*

ఈనెల 27వ తేదీన నల్లగొండలో నిర్వహించే రైతు బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కూన్‌రెడ్డి



నాగిరెడ్డి ఇపలుపునిచ్చారు. అదివారం హాలియాలో బహిరంగ సభను విజయవంతం చేయాలని అటో ప్రచారజాతాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఐతతులు విత్తనాల కొనుగోలు నుండి అమ్ముకునే వరకు నిత్యం దళారీల చేతిలో మోసపోతూ నష్టపోతున్నారరని రైతులకు గిట్టుబాటు ధరకల్పించి సామి నాధన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలన్నారు. మోదీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేకవ ఇధానాలను ఎండగడుతూ రాజకీయాలకతీతంగా రైతులు పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు, జిల్లా సహాయకార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, పోలా వెంకటేశ్వర్లు, కారంపూడి ధనమ్మ, రవినాయక్, పొదిలి వెంకన్న, అనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంటి వైద్య పరీక్షలు

*చౌటుప్పల్, నవంబర్ 20 ప్రభాతవార్త*




చౌటుప్పల్‌లోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని శ్రీ మహాలక్ష్మీ కంటి ఆస్పత్రి వైద్యులచే ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 60 మంది పెన్షన్ దారులకు వైద్య నిపుణులు డా॥వైదేహి, సీనియర్ మేనేజర్ రమేష్‌లు కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు. ఇందులో ఆపరేషన్ అవసరం అయిన ఆరుగురు ఉండగా, అందులో ముగ్గురికి ఆస్పత్రి వారు హైద్రాబాద్‌కు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కర్నాటి శంకరయ్య, కానుగుల వెంకటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బీమిడి మోహన్‌రెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు సిహెచ్.రాజయ్య, బద్దం వసంత, చింతల వీరయ్య తదితరులున్నారు.

# అయ్యప్ప దేవాలయంలో కొనసాగుతున్న నిత్య అన్నదానం

*చౌటుప్పల్, నవంబర్ 20 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం అయ్యప్ప భక్తులు దోమలపల్లి గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు చొల్లేటి శైలేందర్-హేమారాణి దంపతులు స్థానిక అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఉప్పు ఆంజనేయులు, సుదీర్, ఎల్లుబెల్లి అనిల్, సుక్క సుదర్శన్, ఉష్కాగుల నాగరాజు, జెల్లా మురళి, గేదేశ్వర్‌రావు, గంట నాగరాజు, అంనంతరామయ్య, బొడ్డు రాజేందర్‌రెడ్డి, బోరెం వెంకట్‌రెడ్డి, శివ, వంశీ, రామకృష్ణ, అనిల్ తదిరులున్నారు.

# టీఎస్‌యూటీఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 20:*



టీఎస్‌యూటీఎఫ్ అనుముల మండల నూతన కార్యవర్గాన్ని అదివారం హాలియాలోని పెన్షనర్స్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకునన్నారు. ఈసందర్భంగా అనుముల మండల అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా చింతపల్లి రవీందర్, ఉపాధ్యాక్షులుగా చెన్ను వెంకట్‌రెడ్డి, మచ్చ సునిత, కోశాధికారిగా సలిగంటి ప్రతాప్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈఎన్నికలకు అధికారిగా జిల్లా కార్యదర్శి రాచమళ్ల రమాదేవి, పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యద్విగా ఎఉమాళ్ల వెంకేశంలు వ్యవహారించారు. అనంతరం నూతన అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు తక్షణమే ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని, కొత్త పెన్సన్ విధానాన్ని రదుప్ద చేసి ఖపత ప్షెన్ ఇధానాన్ని పునరుద్దరరించాలని కోరారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లవేలలా సహకారం

**భువనగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త :**



పోస్ట్ ఎస్టేట్‌గా పిలవబడుతున్న మీడియా ఆరోగ్యంగా ఉంటేనే సమాజంలో మిగితా వ్యవస్థలు స్పృహతో పనిచేస్తాయని, మీడియాలో రాత్రి, పగలు శ్రమించే జర్నలిస్టుల సమక్షేమానికి తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునితా పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్ఎల్ ఎన్ఎస్ గార్డెన్స్ డాక్టర్ తిరునగరి ప్రాంగణంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ద్వితీయ మహాసభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోశించిన జర్నలిస్టుల సంక్షే మానికి తమ ప్రభుత్వం పలు చర్యలు చేప ట్టినట్లు స్పష్టం చేశారు. భువనగిరి జిల్లాలో జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న టిడబ్ల్యూజె శాఖను అభినందించారు. దేశస్థాయిలో వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమానికి నల్లగొండ ముద్దుబిడ్డ కె.శ్రీనివాస్‌రెడ్డి నాయకత్వం వహించడం గర్వంగా ఉందన్నారు. ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తన కర్తవ్యాన్ని అంకితభావంతో నిజాయితీగా నిర్వహిస్తున్న జర్నలిస్టుల జీవన స్థితి దయనీయంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. సమాజ హితాన్ని కాంక్షిస్తూ పవిత్రమైన జర్నలిజం వృత్తిని కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తున్న జర్న లిస్టులకు ఎల్లవేళలా తమ సహకారం ఉంటుందని బరోసా ఇచ్చారు. ఐజెయు జాతీయ కార్యదర్శి వై.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఏపియుడబ్ల్యూజె సంఘం తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత టియుడబ్ల్యూజె సంఘం దేశంలో అతిపెద్ద సంఘంగా గుర్తింపు పొందడం గర్వించదగ్గ విషయం అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇరాహత్ అలీ మాట్లా డుతూ రా ష్ట్రంలో అత్య ధిక జర్న లిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తూ దేశస్థాయిలోనే టియు డబ్ల్యూజె అగ్రస్థానంలో నిలిచిం దన్నారు. నిరంతరం రాజిలేని పోరాటాలతోనే అది సాద్య మైందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చిన్న మద్య తరహా పత్రికలు, మాక్జిన్ అసో సియేషన్ అద్యక్షులు యుసుఫ్ బాబు, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్య క్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్న బోయిన అంజనేయులు, జిల్లా పౌర సంబం దాల అధికారి వెంకటేశ్వర్‌రావు, ఐజేయు జాతీయ కమిటి సభ్యులు ఎలిమినేటి ఇంద్రారెడ్డి, టియుడబ్ల్యూజె జిల్లా కార్యదర్శి ఎలిమినేటి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధాంతరంగా ఆగిపోయిన భవన నిర్మాణాలు

## అస్తవ్యస్తంగా సాగుతున్న పరిపాలన వ్యవస్థ

**గుండాల, నవంబర్ 20 ప్రభాతవార్త :**

ప్రజా సమస్యల సౌలభ్యం నిమిత్తం మంజూరైన నిధులతో చేపట్టిన భవన నిర్మాణాలు మండలంలోని పెద్దపడిశాల గ్రామంలో అర్ధాంతరంగా ఆగిపోయాయి. గత ఆరేళ్ల క్రితం గ్రామ పంచాయతీ నిర్మాణం కోసం సుమరుగా రూ.13 లక్షలు మంజూరయ్యాయి. ఇట్టి నిధులతో గ్రూప్ లెవల్ నిర్మాణాలు చేసినా నిర్వాహకులు అసంపూర్తిగానే గాలికి వదిలేశారు. అలాగే గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సమీపంలోనే కమ్యూనిటీ భవనం సైతం అర్ధాంతరంగానే ఆగిపోయింది. గ్రామ పంచాయతీ భవనం, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టిన నిర్వాహకులు అసంపూర్తిగానే పనులు చేసి అర్ధాంతరంగా గాలికి వదిలేయడంతో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రజలకు మెరుగైన సేవలు అందించలేకపోతున్నారు. లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణాలు అసంపూర్తిగా వదిలేసి నిర్వ హకులు చేతులు దులుపుకున్నా వాటిని పూర్తి చేయించడానికి సంబంధిత అధికారులు సైతం నిర్లక్ష్యం చూపుతున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే పరిస్థితి గుండాల మండల కేంద్రంలో బిసి



కమ్యూ నిటీ హాల్, తుర్కలాషపురం గ్రామంలో గోపాలమిత్ర భవనం, అంబాలలో బిసి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాలు సైతం అర్ధాంతరంగానే ఆగిపోయాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి అర్ధాంతరంగా ఆగిపోయిన పనులకు నిధుల మంజూరుకు మోక్షం కలిగించి సకాలంలో పూర్తిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మరాఠి బీరప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బలోపేతం దిశగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ

**భువనగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త :**

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ బలోపేతం దిశగా ప్రయాణిస్తుందని వైఎస్ఆర్‌టిపి జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై వైఎస్ఆర్‌టిపి పోరాటంలో ముందుందని పార్టీ అధినేత్రి శర్మిలమ్మ పాదయాత్రలో సమస్యలపై తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ప్రజా సమస్యల కొరకే పార్టీ పుట్టిందని, తెలంగాణలో సాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రాలదోలి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సువర్ణ పాలనను తీసుకురావడమే లక్ష్యమన్నారు. అనంతరం బీబీనగర్ మండల ప్రధాన కార్యదర్శి గూడూరు గ్రామానికి చెందిన గొలనుకొండ ప్రశాంత్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. తనకు పధవి రావడానికి



సహకరించిన జిల్లా సీనియర్ నాయకులు ములుగు రాములు, కరకాల రమేష్‌కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అద్యక్షులు షకీల్, సీనియర్ నాయకులు మర్రి రాములు, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు లింగసాయి, ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షులు కరకాల రమేష్, పట్టణ అధ్యక్షులు సాయి నివాస్, పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి రాఖేష్, వసీం తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం

**భువనగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త :**

పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గాన్ని ప్రమాణస్వీకారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు కొండెపర్తి బాలాచారి అధ్యక్షతన కార్యవర్గానికి ప్రమాణస్వీకారం చేయించారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ స్వర్ణకారులు చాలా వెనకబడ్డారని, వీరికి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. పేద స్వర్ణకార కుటుంబాలను ఆదుకునేలా పథకాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా సర్ణకారుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెల్దుర్తి రంగయ్య, రాష్ట్ర ఉపాద్యక్షులు రాందాసు లక్ష్మణాచారి, కోశాధికారి చంద్రశేఖరా చారి, మార్కెట్ కమిటి డైరెక్టర్ వెల్దుర్తి రఘునాధ్, సీనియర్ జర్నలిస్టు గోవర్ధనాచారి, సంతోష్, గిరి, వెంకటేశ్వర్లు, అంజనేయులు, శ్రీకాంత్, వెల్దుర్తి సాయినాధ్, కుందారపు కృష్ణాచారి, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పీసరి శ్రీకాంత్, తంగళ్ల నర్సింహచారి, పోచంపల్లి వీరాచారి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త :**



పురపాలక కేంద్రంలోని శాంతినికేతన్ హైస్కూల్‌కు చెందిన 2000-01 10వ తరగతికి చెందిన విద్యార్థులు ఆదివారం పురపాలక పరిధిలోని రమాదేవి ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆట, పాటలతో గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐతరాజు శ్రీనివాస్, దామోదర్‌రెడ్డి, ఎడ్ల తిరుమల్‌రెడ్డి, వారాల నరేందర్‌రెడ్డి, పాండాల మహేశ్వర్, పోతగల్ల కుమార్, విద్యార్థులు గునిగంటి సంతోష, కవిత, పుష్పలత, శైలజ, చంద్రశేఖర్, మోటె రాజు, నరేందర్, ఆకుల బాబురావు, శ్రవణ్, దేవేందర్, శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్షవర వృత్తిదారులు కడుపు కొట్టేందుకే కార్పోరేట్ సెలూన్ షాపులు

**మోత్కూర్, నవంబర్ 20 ప్రభాతవార్త :**



రెక్కాడితేగాని కడుపు నిండని పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్న క్షవర వృత్తిదారుల బ్రతుకుదెరువు పై దెబ్బకొట్టేందుకే రిలయన్స్ కార్పోరేట్ సెలూన్ షాపులు ఏర్పాటు కాబోతున్నాయని అందరం ఐఖ్యంగా ఉండి రిలయన్స్ సెలూన్ షాపులను అడ్డుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. మోత్కూర్‌లో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెద్ద పెద్ద ప్రభుత్వరంగ సంస్థలనే కాకుండా చిరు వ్యాపారులు, సేవా వృత్తులను కూడా బడాపెట్టుబడి సంస్థ చైతుల్లో పెట్టేందుకు మోడి సర్కార్ సిద్ధపడిందని విమరిశ్చంచారు. వాటిని అడ్డుకోవడానికి క్షవర వృతిదారులందరూ ఐఖ్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షవర వృత్తి నాయకులు దడిపెల్లి ప్రభాకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఉచిత మెగా వైద్య శిభిరం

**మోటకొండూర్, నవంబర్ 20 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో చావ ఫౌండేషన్ వారి 90వ ఉచిత మెగా వైద్య శిభిరాన్ని సర పంచ్ వడ్డెబోయిన శ్రీలత, డాక్టర్ చావ రాజ్‌కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న చావ ఫౌండేషన్ వారిని అభినందించారు. పేదకులు షుగర్, బీపి, థైరాయిడ్, కీళ్ల పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణి చేశారు. ఆస్పత్రి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పల్ల వెంకట్‌రెడ్డి, ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్, ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, ఎంపిడిఓ వీరస్వామి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్థాయి చిత్రకళ పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**మోత్కూర్, నవంబర్ 20 ప్రభాతవార్త :**

జాతీయ గ్రంథాలయ 55వ వారోత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయిలో నిర్వహించిన చిత్రలేఖనం మరియు పోస్టర్ మేకింగ్ పోటీల్లో మోత్కూర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనంలో వై.వేణు ప్రథమ, హితాబిషేక్ ద్వితీయ, డి.యశ్వంత్ తృతీయ స్థానం, పోస్టర్ మేకింగ్ ఎం.ప్రనీత్‌కుమార్ ప్రథమ, ఆర్.అఖిల్ ద్వితీయ, శ్రావన్‌కుమార్ తృతీయ స్థానం, వ్యాసరచన పోటీల్లో డి.అరుణ్‌కుమార్ ప్రోత్సాహక బహుమతులు జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి చేతులమీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు పొందినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుల బిక్షమయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్రకళ ఉపాధ్యాయుడు బాలెంల నరేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు బోనాల బాష తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**- అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన**

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 20 ప్రభాతవార్త*

మండలంలోని బూరుగడ్డ మాచారం గ్రామంలో వేంచేసియున్న చారిత్రక దేవాలయం శ్రీఆది వరాహ లక్ష్మి వేణుగోపాలస్వామివారి దేవస్థానంలో ఆదివారం ఉదయం 6 గంటలకు ఆరాధన, సేవాకాలం, బాలభోగం, 9 గంటలకు నిత్యారాధన, సామూహిక శ్రీవిష్ణు సహస్రనామ పారాయణ, సహిత ఫలపుష్పార్చన, చతుస్థానార్చన, మూల మంత్ర హోమం, నిత్య పూర్ణాహుతి, తీర్థప్రసాదగోష్టి నిర్వహించారు. పవిత్రోత్సవంలో భాగంగా శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని భక్తుల సౌకర్యార్థం రూ.20 లక్షలతో నిర్మించబడిన షెడ్‌ను ప్రారంభించారు. అనంతరం



మాచవరం గ్రామంలో డిఎంఎఫ్‌టి నిధుల నుండి మంజూరైన రూ.35 లక్షల విలువ గల సిసి రోడ్డు, మన ఊరు, మన బడి కార్యక్రమంలో భాగంగా ఎంపిపిఎస్ స్కూల్ నూతన భవనం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాటాడుతూ తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని బూరుగడ్డ దేవాలయ అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపి. లక్ష్మణరావు, యజ్ఞాచార్యులు శ్రీమాన్ శ్రీముడుంబై పవన్‌కుమారాచార్యులు, స్థానాచార్యులు ముడుంబై శ్రీనివాసాచార్యులు, ఆలయ అర్చకులు హరీశ్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ షేక్ సలీమా రంజాన్, మాజీ దేవాలయ చైర్మన్ కొత్త నాగరాజు, దేశ్‌ముఖ్ అరుణ్ కుమార్, గెల్లి రవి, ఉప సర్పంచ్ శీలం ఆదెమ్మ, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గువ్వల వీరయ్య, గుండు సైదులు, షేక్ అలీ, ఆవుల వెంకటి, మాజీ ధర్మకర్తలు కాసాని గోపాలం, యరగాని వెంకటేశ్వర్లు, మట్టపల్లి, లింగయ్య, పూర్ణ, అయోధ్య, సైదమ్మ, నాగమణి, ఆలయ సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, ఉపేందర్, రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్‌లో చేరిక

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని శివాజీనగర్‌కు చెందిన బాపట్ల నవీన్ సొంత గూటికి టిఆర్ఎస్ పార్టీలో చేరగా టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి టిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకిఆహ్వానించారు. ఈ సందర్భంగా చల్లా శ్రీలతారెడ్డి మాట్లాడుతూ యువతను ప్రలోభాలకు గురి చేయవద్దని, అభివృద్ధిలో పోటీ పడదామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కొమ్రరాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త*



నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ 4వ వార్డు ఇంఛార్జ్ బొల్లే పల్లి వెంకన్నగౌడ్, యువజన నాయకులు సురసాని అజిత్‌రెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల రామకృష్ణారెడ్డి, చిన రామ కృష్ణారెడ్డి, సయ్యద్‌బాషా, జంగిలి వెంకన్న, బారీ సోమయ్య, ఇంజమూరి శ్రీకాంత్, కేశవరపు మహేష్‌చారి, అంజి, చింతల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొంటుంది

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 20 ప్రభాతవార్త*

రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వానాకాలం ధాన్యంకొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎ- గ్రేడ్ రకానికి రూ.2060, కామన్ రకానికి రు. 2040లు క్వింటాకు చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని, మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కంచర్ల మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్ జక్కుల మల్లమ్మ, దేవరం మల్లేశ్వరి,



మీసాల శ్యాంసుందర్, దుగ్గి బ్రహ్మం, భూక్యా లచ్చీరాంనాయక్, గోసుల శ్రీను, కటారు శ్రీను, జక్కుల నరేందర్, సివో నరేందర్‌రెడ్డి, సిబ్బంది ఉపేందర్, నరేష్, రైతులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫొటో ఎడిటర్‌గా సుధీర్

*తిరుమలగిరి నవంబర్ 20 ప్రభాతవార్త*



హైద్రాబాద్‌లో జరుగుతున్న ఫొటోటెక్ కార్యక్రమంలో తిరుమలగిరి మండలానికి చెందిన సుంకరి సుధీర్ ఉత్తమ ఫొటో ఎడిటర్ అవార్డు అందుకున్నారు. గత 15 సంవత్సరాల నుండి ఎడిటింగ్ విభాగంలో పని చేస్తున్నందుకు ఆదివారం హైద్రాబాద్‌లో జరిగిన ఫొటోటెక్ కార్యక్రమంలో ఉత్తమ ఎడిటర్‌గా రాష్ట్ర ఉపాధ్యక్షుని చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి, కిష్టు నాయక్, ఎస్.మధుకర్‌రెడ్డి, గంగాధర్, రమేష్, చిరంజీవి పాల్గొన్నారు.

# బ్రాహ్మణులంతా ఐక్యం కావాలి

*హుజూర్‌నగర్ నవంబర్ 20 ప్రభాతవార్త*



బ్రాహ్మణులంతా ఐకమత్యంతో వెలుగుతూ సేవాభావంతో ఉండాలని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నారపురాజు శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం కెవిఎస్ఎన్ వర ప్రసాద్ సోదరుల తోటలో జరిగిన బ్రాహ్మణ కార్తీక వన సమారాధనలో పాల్గొన్న సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఉదయం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు, అభిషేకాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ ప్రముఖులైన ద్రోణ శ్రీనివాసశర్మ, డా.వరాహభట్ల సాయి కృష్ణ, రఘువంశీలను పట్టు శాలువాతో, పూల దండలతో సన్మానించారు. నారపురాజు వెంకటేశ్వరరావు సరస్వతి కుటుంబ సభ్యులు, ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. దేశ్‌ముఖ్ అరుణ్‌కుమార్ దంపతులు ఆటల, పాటల పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముడుంబ దామోదరాచార్యులు, కెవి.చలపతిరావు, జగదీష్‌చంద్ర ప్రసాద్, వివి.శ్యాంసుందర్, రంగబట్టరాచార్యులు, చకిలం ఉమ, నర్సింహారావు, రామారావు, బలరాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత

*మేళ్ళచెరువు నవంబర్ 20 ప్రభాతవార్త*



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్, శ్రీనగర్ కాలనీల్లో గల లిటిల్ స్కాలర్‌స్కూల్‌లో ఆదివారం జరిగిన పాఠశాల వార్షికోత్సవాల ముగింపు కార్యక్రమాల సభలో ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు, విద్యాభివృద్ధికి, పాఠశాలల అభివృద్ధికి, గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. విద్యార్థులకు చదువులతోపాటు క్రమశిక్షణ నేర్పాలని కోరారు. తదుపరి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయురాలు పావని, హెచ్ఆర్ హెడ్ డా.కె.నాగేశ్వరరావు, శ్రీరామ మూర్తి, పరిశ్రమ అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌కు తరలివెళ్లిన పిఆర్‌టియు నాయకులు



*తిరుమలగిరి నవంబర్ 20 ప్రభాతవార్త*

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం గజ్వేల్‌లో జరిగే రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి తిరుమలగిరి నుండి ఉపాధ్యాయ సంఘ నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, రామలింగారెడ్డిలు మాట్లాడుతూ అన్ని కేటగిరిల ఉపాధ్యాయుల ప్రమోషన్లను, బదిలీలను వెంటనే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో జరిగే సమావేశంలో ప్రభుత్వ ప్రతినిధిగా రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పాల్గొననున్నారని, ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని చెప్పారు. గజ్వేల్‌కు వెళ్లినవారిలో జిల్లా మాజీ అధ్యక్షులు కృపాకర్‌రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షుడు కోటయ్య, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నరేష్, తిరుమలగిరి మండలశాఖ అధ్యక్షుడు ఆలకుంట రాములు, ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి అశోక్‌రెడ్డి, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులంతా సాంకేతిక రంగంలో రాణించాలి

*మేళ్ళచెరువు నవంబర్ 20 ప్రభాతవార్త*

స్థానిక ఐడియల్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన విద్య, వైజ్ఞానిక ప్రదర్శన, ముగింపు కార్యక్రమాల సభలో మండల విద్యాధికారి భూక్యా సైదానాయక్ మాట్లాడుతూ విద్యార్థులంతా సాంకేతిక రంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. 70 రకాల ప్రదర్శనలను విద్యార్థులకు చూపిస్తు వివరించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అనేక సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో సముద్రాల రమణకుమార్, రాజ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, వీరబాబు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధులకు దుస్తుల పంపిణీ

*నేరేడుచర్లరూరల్ నవంబర్ 20 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో రోడ్డు వెంట బస్ షెల్టర్లలో ఉంటున్న అనాధ వృద్ధులకు మండల బిజెపి అధ్యక్షుడు పార్ధనబోయిన విజయ్‌కుమార్, గ్రామ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మానవతా ధృక్పధంతో దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామశాఖ అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి దిద్దకుంట్ల విజయ్‌రెడ్డి, నాయకులు చింతలచెరువు సతీష్, పత్తేపురం వెంకటేష్, వెంకన్న, పాతకోటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నిత్య గీతాలాపనపై అఖిలపక్ష సమావేశం

చిట్యాల, నవంబర్ 20 ప్రభాతవార్త



చిట్యాల మున్సిపాలిటీలో ప్రతి రోజు ఉదయం జాతీయ గీతాలాపన చేయాలనే ఉద్దేశ్యంతో ఆదివారం అఖిలపక్ష సమావేశం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. జాతీయ నిత్య గీతాలాపన కార్యక్రమం ప్రారంభం చేయుట కోసం మున్సిపల్‌లోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, పట్టణ పెద్దలతో అవగాహన సదస్సును ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, డిసిసి ఉపాధ్యక్షుడు పోకల దేవదాస్, సిపిఎం జిల్లా నాయకుడు జిట్టా నగేష్, బిజెపి పట్టణ కార్యదర్శి గంజి గోవర్ధన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు పోలేపల్లి సత్యనారాయణ, జిట్టా చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### భాదిత కుటుంబానికి

## నగదు, బియ్యం అందజేత

చిట్యాల రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కురుపాటి యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్, మాజీ జడ్పీటీసి శేపూరి రవీందర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. 50 కిలోల బియ్యం, రూ. 5 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, కోరబోయిన లింగస్వామి, ఈదుల పవన్, చింతకాయల రాము, ఉయ్యాల లింగస్వామి, పాలకూరి వెంకన్న, మాదగోని యశ్వంత్, వడ్డేపల్లి సాయి, గుంటోజు పవన్, ఊడుగు శ్యామ్, చింతల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో - స్కార్పియో ఢీ...ఒకరు మృతి

### పలువురికి గాయాలు

మునుగోడు, నవంబర్ 20 ప్రభాతవార్త



ఆటో స్కార్పియో ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా పలువురు గాయపడిన సంఘటన మండల కేంద్రంలోని నార్కెట్‌పల్లి వెళ్లే దారిలో మూలమలుపు వద్ద ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ సతీష్‌రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఊకొండి గ్రామానికి చెందిన అంజయ్య అనే వ్యక్తి వలస వచ్చి గ్రామంలో నివసిస్తూ ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిసు_్తన్నాడు. ఆదివారం ప్రయాణీకులను వాహనంలో ఎక్కించుకుని మునుగోడు నుండి సింగారం గ్రామంలో జరిగే దశ దిన కార్యక్రమానికి వెళ్తుండగా అతి వేగంగా వచ్చిన స్కార్పియో ఆటోను ఢీకొట్టగా ఆటోలో ప్రయాణిస్తున్న అశ్విని, అంజమ్మ, పుష్పమ్మ, సత్యనారాయణలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆటోలో ప్రయాణిస్తున్న కంచనపల్లి గ్రామానికి చెందిన నకిరేకంటి పుష్పమ్మ మృతి చెందారు. గాయపడిన వారి బంధువు కర్నాటి అశోక్ ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ ఘనటకు అతివేగంగా వచ్చిన స్కార్పియో వాహనమే కారణమని స్థానికులు పేర్కొంటున్నారు.

## సుదర్శన క్రియ ద్వారా ఎన్నో లాభాలు

చిట్యాల, నవంబర్ 20 ప్రభాతవార్త



చిట్యాల మున్సిపాలిటీలో శ్రీ రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో లాంగ్ సుదర్శన క్రియ, యోగా, మెడిటేషన్ కార్యక్రమాలు ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాసరావు గురూజి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు, కిషోర్‌లు ప్రారంభించారు. శిక్షకులకు పలు రకాల సాధనలు చేయించారు. మనలోని ఒత్తిడిని జయించే ఏకైక అస్త్రం సుదర్శన క్రియ అని, సుదర్శన క్రియ ద్వారా మన శారీరక, మానసిక ఆరోగ్య పరిస్థితులను మెరుగుపర్చుకోవచ్చని తెలిపారు. మనలోని ఏకాగ్రతను పెంచుకునే విధంగా, మన మనసును మన ఆధీనంలో ఉంటే చాలా ఆనందంగా సంతోషకంగా ఉంటుందని, అదే విధంగా ప్రతి రోజు యోగా, మెడిటేషన్ ప్రతి ఒక్కరు చేయాలని, శ్వాసపైన ధ్యానం, మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. సుదర్శన క్రియ, మెడిటేషన్ ద్వారా మనలోని ఎన్నో బలహీనతల నుండి విముక్తి లభిస్తుందన్నారు. రక్తపోటు, మధుమేహం, పక్షవాతం మొదలగు వాటిని అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాకాల దినేష్, ఉయ్యాల లింగస్వామి, దోటి సైదులు, బుంగ రమేష్, ఈదుల పవన్, బొంగు శంకరయ్య, గంగాపురం సాయిరాం, శివప్రసాద్, పల్లపు సాయి, గుర్రం హరీష్, అనంతల సైదులు, రాజారాం, వావివాల మహేష్, కొండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున్‌స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే వేముల ప్రత్యేక పూజలు

చిట్యాల రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త



మండలంలోని వెలిమినేడు గ్రామంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి, శ్రీ జమదగ్ని సమేత రేణుక ఎల్లమ్మ, శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఆ గ్రామానికి చెందిన శివసత్తులు రూపని సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు స్వామి వారి ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ గోలి గణేష్, సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, కాటం సత్తయ్య, గోలి మహేష్, దేశగోని మల్లేష్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

రామన్నపేట, నవంబరు20 ప్రభాతవార్త

విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మహాత్మగాంధీ యూనివర్సిటీ డైరెక్టర్ కొప్పుల అంజిరెడ్డి, కళాశాల వ్యవస్థాపకులు పనకంటి భాస్కర్‌రావులు సూచించారు. మండల కేంద్రంలోని శ్రీ హిందూ జూనియర్ కళాశాల వారి స్వాగతోత్సవాలు శనివారం స్థానిక జె.పి ఫంక్షన్‌హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉత్తమపౌరులుగా ఎదగాలని, అలాగే మంచి వాతావరణంలో విద్యనభ్యసించి తల్లిదండ్రులకు, గురువులకు పేరుప్రఖ్యాతులను తేవాలన్నారు. గత సంవత్సరం ఈ కళాశాలలో 10/10 మార్కులను సాధించిన ముగ్గురు విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలో పాలొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పాల్ సతీష్‌కుమార్, వైస్ ప్రిన్స్‌పాల్ శ్రీదేవి, దేవేందర్‌రావు, అద్యాపకులు విజయ్‌కుమార్, లింగస్వామి, శ్రీనివాస్, నర్సింహ, రవికుమార్, మాధవి, వరలక్ష్మి, విజయలక్ష్మి, నవీన్, రాణి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న లక్ష దీపోత్సవం

చిట్యాల, నవంబర్ 20 ప్రభాతవార్త



అత్యంత పవిత్ర మాసమైన కార్తీక మాసంలో దీపాలు వెలిగించడం ఆనవాయితీ. కార్తీక మాసం సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని దూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ అధ్యక్షతన ఘనంగా నిర వ్హిస్తున్నారు. శనివారం ప్రారంభమైన ఈ దీపోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో తులసీ దామోదర కళ్యాణం నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన మహిళలు దీపాలను వెలిగించి భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవార కూడా కార ్యక్రమాన్ని నిర్వహించనున ్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కనకదుర్గ గుడి చైర్మన్ శీలా సత్యనారాయణ, కౌన్సిలర్ పందిరి గీత, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, రంగా వెంకన్న, కలకుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ



మునుగోడు, నవంబర్ 20 ప్రభాతవార్త

నవంబర్ 21న ప్రపంచ మత్స్యకార దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా మహాసభ అధ్యక్షులు వెలుగు రవి, యువజన విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొల్లా వెంకట్ ముదిరాజ్ కలిసి తెలంగాణ ముదిరాజ్ మహాసభ వాల్‌పోస్టర్లను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి అన్ని రంగాలలో వెనుకబడి ఉందని, సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులు మెరుగుపర్చుకోవాలని తెలియజేశారు. ముదిరాజ్ జాతి చిరకాల వాంఛ అయిన బిసి డి నుండి బిసి ఎ లోకి మార్చాలని అదే విధంగా రూ. 1000 కోట్లతో కార్పోరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వనం యాదయ్య, సూర శంకర్, వనం లింగయ్య, జెట్టి గణేష్, కొంక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ చెన్నకేశవ వీరాంజనేయస్వామి



## గాయత్రి మహాయజ్ఞం

మునుగోడు, నవంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని పలివెల గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ వీరాంజనేయ స్వామి గాయత్రి యజ్ఞమును ఆదివారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ యజ్ఞానికి డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎల్లవేళలా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హనుమాన్

## అన్ని దానాల్లో రక్తదానం గొప్పది

*చౌటుప్పల్, నవంబర్ 20 ప్రభాతవార్త*



ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్న సంకల్పంతో ఆదివారం ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్టును ఏర్పాటు చేయగా, ఆదివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజు మాట్లాడుతూ ఎంతో మంది ప్రజలు రక్తహీనతతో మృత్యువాత పడుతున్నారని, వారికి కొంత మంది దాతలు ఇచ్చే రక్తదానం వల్ల ప్రాణాలు నిలుస్తాయన్నారు. ట్రస్టును ఏర్పాటు చేసిన బోదుల మురళిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్వై పట్టణ అధ్యక్షులు తోర్పునూరి నర్సింహగౌడ్, నాయకులు కాసుగుల వెంకటయ్య, ట్రస్టు సహాయకులు రిజ్వాన్, విష్ణు, నరేష్, కాకి సుందరయ్య, ఎండి.ఖయ్యూం, కాసీం, మామిడి శివ, మున్నా, జావిద్ తదితరులున్నారు.

## తెలంగాణలో ఇతర పార్టీలకు భవిష్యత్ లేదు

*శాలిగౌరారం, నవంబర్ 20 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్‌కు తప్ప ఇతర పార్టీలకు భవిష్యత్తు లేదని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన 26 మంది ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలతో ప్రయోజనం అందిస్తేనే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అయితగోని వెంకన్న, కొత్తపల్లి అన్వేష్, గిరగాని నరేష్, సంపంగి అంజి, ఎలిశాల చంటి, మహేందర్, తీగలపల్లి కూరెళ్ల యాదగిరి, ఎర్ర శ్రీను, బండారి శంభుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న టిఆర్ఎస్‌లో చేరికలు

*కేతేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త*

మండల పరిధిలోని చీకటిగూడెం గ్రామానికి చెందిన ఎంపిటిసి దాచేపల్లి నర్మదా నాగేశ్వరరావు, ఇనుపాముల గ్రామం నుండి సుమారు 200 మంది కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు దైద అఖిల్‌లు ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పార్టీలో చేరిన వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల నాయకత్వంలో పనిచేసేందుకు పార్టీలోకి వచ్చిన వారందరికీ స్వాగతం తెలిపారు. బిజెపి నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొర్ర కిరణ్, మాచర్ల వెంకన్న, పసల అలెగ్జాండర్, వంటెపాక పవన్, బోడ జానీ, జిల్లా శేషి, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, నవంబర్ 20 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లో నిర్వహించే రైతు సంఘం జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి, కార్యదర్శి మాటూరి బాలరాజులు కోరారు. స్థానిక కందాల రంగారెడ్డి భవన్‌లో రైతు సంఘం మండల 5వ మహాసభల్లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రైతుల పట్ల పాలకులు చిన్న చూపుతో దేశ ప్రాథమిక రంగం అయిత వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టి వేశారన్నారు. నూతన వ్యవసాయ చట్టాలతో వందలాది మంది రైతుల ప్రాణాలను బలిగొన్నదన్నారు. రైగాంత సమస్యలపై సమీక్షించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని, అధిక సంఖ్యలో రైతులు, ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, బోరెం నర్సిరెడ్డి, ఆకుల ధర్మయ్య, సామిడి అంజిరెడ్డి, మాదగోని మారయ్య, సప్పిడి లక్ష్మారెడ్డి, చింతపల్లి నర్సిరెడ్డి, ఎల్లరాజు యాదగిరి, అంతటి అశోక్, గుడేటి నర్సింహ, కొండ శ్రీశైలం, శేఖర్ తదితరులున్నారు.

# కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుంది

*నల్లగొండ టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను జేబు సంస్థలుగా వాడుకుంటూ నిర్వీర్యం చేస్తుందని ఓయు జెఎసి ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజారాం యాదవ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం – రాజ్యాంగ సంస్థల దుర్వినియోగం అనే అంశంపై ఓయు జెఎసి, టిఎస్ జెఎసి, సామాజిక, ప్రజా సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఉద్యోగ, కార్మిక సంఘాల ప్రతినిధులతో పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ భావజాలంతో విష సంస్కృతిని ప్రవేశపెడుతుందన్నారు. మతం పేరుతో దేశంలో అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తిని నాశనం చేస్తుందన్నారు. రాజ్యాంగ సంస్థలపై కేంద్రం ఆధిపత్యం చెలాయిస్తూ స్వలాభాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. బిజెపిలో చేరితే పదవులు, కాంట్రాక్టులు ఇస్తామని ప్రలోభాలకు గురి చేస్తున్నా రన్నారు. లేదంటే చిత్రహింసలకు గురి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు, మేధావులు స్పందించాలని, ప్రజాస్వామ్య పద్ధతిలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. రిటైర్డ్ ఐఎఎస్ చొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం ఉండాలని లేని పక్షంలో అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను స్వలాభాల కోసం వాడుకోవద్దని సూచించారు. బక్కతట్ల వెంకట్ యాదవ్ నిర్వహణలో జరిగిన ఈ సమావేశంలో నాయకులు ప్రభాకర్, అశోక్, హరీష్‌గౌడ్, బీర పంకజ్ యాదవ్, పందుల సైదులు, అంబటి వెంకన్న, నేతి రఘుపతి, పాలడుగు నాగార్జున, బకరం వెంకన్న, మూనాస్ వెంకట్, దుడుకు లక్ష్మీనారాయణ, మారపాక నరేందర్, కట్ల శ్రీను, ప్రసన్నకుమార్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలపై జీఎస్టీని రద్దు చేయాలి

*నల్లగొండ టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను విస్మరిస్తున్నాయని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని పద్మానగర్‌లో జరిగిన తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై విధించిన జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల పని గంటలు తగ్గించి పనికి తగ్గ వేతనాలు పెంచాలన్నారు. యజమానులు, కార్మికులకు సరైన వసతులు వర్తింపజేసి భీమా సౌకర్యం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పవర్ లూం కార్మికులు, పరిశ్రమల సమస్యల పరిష్కారం కోసం కార్మికులకు అండగా నిలబడేందుకు కార్మికులందరినీ ఐక్యం చేస్తూ పోరాటాలను నిర్వహించేందుకు 2018లో పవర్ లూమ్‌హ వర్కర్స్ యూనియన్ సిరిసిల్లలో ఆవిర్భవించిందని తెలిపారు. ధన బలం, పెట్టుబడిదారుల అండదండలతో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం ఉదారవాద విధానాలతో పాటు హిందుత్వ ఎజెండాను మరింత దూకుడుగా అమలు చేస్తుందని విమర్శించారు. జమ్ము కాశ్మీర్ రాష్ట్రాన్ని కేంద్రపాలిత ప్రాంతాలుగా విడగొట్టి 370 అధికారాన్ని రద్దు చేసి పైశాచిక నిర్బంధ కాండ కొనసాగిస్తుందని విమర్శించారు. కార్పొరేట్ల లాభాల కోసం భారత కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చి బిజెపి పాలిత రాష్ట్రాల్లో 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచడంతో పాటు మూడు సంవత్సరాలు కార్మిక చట్టాలను సస్పెండ్ చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేశాయన్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ముశం రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, కూరపాటి రమేష్, గంజి మురళీ ధర్, గుర్రం ధనలక్ష్మి, వెంకటేశ్వర్లు, దండంపల్లి సత్తయ్య, కోడెం రమణ, శ్రీనివాస్, అద్దంకి నరసింహ, రాములు, చంద్రశేఖర్, గంజి నాగరాజు, పెండెం బుచ్చిరాములు, కర్నాటి శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అమలు చేయాలి

*కేతేపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త*



నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి దళిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే దళిత బంధు అమలు చేయాలని టిపిసిసి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజవర్గం ఎస్సీకు రిజర్వ్ చేయబడినందున నియోజకవర్గంలోని రామన్నపేట, చిట్యాల, నార్కెట్‌పల్లి, కట్ట ంగూరు, నకిరేకల్, కేతేపల్లి మండలాల్లో దాదాపు 16 వేల దళిత కుటుంబాలు ఉన్నాయని , ఎస్సీ కార్పోరేషన్ నుండి ఏ ఇతర సంస్థల నుండి రుణాలు అందక యువకులు పని లేక కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని, దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని మోసం చేసిన విధంగా సబ్‌ప్లాన్ నిధులు దళితులకు చేరకుండా దారి మళ్లించినట్లే దళిత బంధును కూడా వదిలేయకుండా వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని దళిత కుటుంబాలకు రూ. 10 లక్షలు ఇప్పించే బాధ్యత దళిత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత సురేష్, ఎంపిపి పెరుమాళ్ల శేఖర్, నాయకులు కోట పుల్లయ్య, అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, నకిరేకంటి మంగమ్మ, బయ్య ముత్తయ్యయాదవ్, బయ్య వెంకటేష్ యాదవ్, కృష్ణ, ఎండి యూసుఫ్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి జయంతి వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 20 ప్రభాతవార్త*



మాజీ మంత్రి స్వర్గీయ పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి జయంతి వేడుకలను ఆదివారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. గిరిజన తండాలకు రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించిన ఘనత గోవర్ధన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో మందుగుల బాలకృష్ణ, మునగాల రమణారెడ్డి, దంటిక నరసింహ, అందె నరేష్, జక్కిడి చంద్రారెడ్డి, బైకని నరేందర్, గూడూరు వెంకట్‌రెడ్డి, ఏపూరి సతీష్, రత్నపల్లి యాదయ్య, గుత్తా రవీందర్‌రెడ్డి, మైలారం రాములు తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*చండూరు రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త ఏలే మల్లిఖార్జున్ ఆదివారం మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మల్లిఖార్జున్ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు పంపించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక నాయ కులు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే విధంగా ప్రభుత్వం ద్వారా కుటుంబాన్ని అన్ని విధాల ఆదు కుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, కలిమికొండ జనార్దన్, పున్న ధర్మేందర్, గంజి వెంకటేశం, భూతరాజు వెంకన్న, శ్రీకాంత్, వీరమళ్ల స్వామి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా టిఆర్ఎస్ నాయకులు కర్నాటి విద్యాసాగర్ మల్లిఖార్జున్ కుటుంబ సభ్యులకు రూ. 13 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట జూలూరు వెంకటేశం, ఏలే సుధాకర్, నందు, దామోదర్, రామకృష్ణ, శ్రీను ఉన్నారు.

## దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున అమలు చేస్తున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ అని నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమిర్త లింగయ్య అన్నారు. ఆదివారం మండలంలోని దాసరిగూడెం, పోతినేపల్లి, గ్రామాలలో సిసి రోడ్లు, చెక్కుల పంపిణి మరియు వివిధ అభివృద్ధి పథకాల ప్రారంభోత్సవాలలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో కేసీఆర్ పాలనలో అభివృద్ధి పరుగుల పెడుతుందని వారు పేర్కొన్నారు. బిజెపి కులాల మధ్య కుంపట్లు, మతాల నడుమ చిచ్చులు పెడుతుందని నల్లధనం తీసుకొచ్చి 15 లక్షల రూపాయల చొప్పున పేదలకు అందిస్తానన్నమోడీ ఇప్పటివరకు ఎందుకివ్వడంలేదని ప్రశ్నించారు. కేంద్రంలో ఢిల్లీ గద్దపైన కూడా గులాబీ జెండా ఎగురవేసే విధంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ అని గుర్తు చేశారు. దేశంలోనే తొలిసారిగా దళిత బంధు



పథకాన్ని అమలు చేసిన ఘనత కేసీఆర్‌దే నని ఆయన అన్నారు. పనిచేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి తప్పక అండగా నిలవాలని, మిషన్ కాకతీయ ద్వారా భూగర్భ జలాలు పెరిగాయని, 24 గంటల విద్యుత్ సరఫరా, రైతు బంధు, ఉపాధి అవకాశాల కల్పనతో ప్రభుత్వానికి ప్రజల్లో ఆదరణ రోజురోజుకు పెగురుతుందని వారు తెలిపారు. కార్యక్రమాలలో స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయాల చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి హాజరైన మండల పిఆర్‌టియు బృందం

*పెద్దవూర, నవంబర్ 20 ప్రభాతవార్త:*



గజ్వేల్‌లో జరిగిన ప్రొగేసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర కౌన్సిల్ పిఆర్‌టియు పెద్దవూర బృందం హాజరైయ్యారు. ఈ సమావేశానికి పెద్దవూర మండలం నుండి పిఆర్‌టియు మండలాధ్యక్షుడు డండా వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సక్రునాయక్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షులు ఇరుమాది పాపిరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దేవేందర్‌లు పాల్గొన్నారు.

## మిర్యాలగూడను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

*మిర్యాలగూడ అర్బన్, నవంబర్ 20 ప్రభాతవార్త*

మిర్యాలగూడను ప్రత్యేక జిల్లాగా తక్షణమే ప్రకటించాలని జిల్లా సాధన ఉద్యమ నాయకులు ఎఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫరూక్, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్‌లు అన్నారు. అదివారం స్థానిక షెడ్యూల్ కులాల, ఎస్‌సి బాలుర వసతి గృహంలో విద్యార్థులందరికి మిర్యాలగూడ జిల్లా అయితే కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గానికి విద్య, వైద్యంకు సంబంధించిన పెద్ద పెద్ద చదువులు అందని ద్రాక్షేగా మిగిలిపోయాయని, వెంటనే మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేస్తే ఎంతో మంది విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఒక కోటి, రెండు



మండలాలు ఉన్న నియోజకవర్గాలను జిల్లాలుగా చేసి అన్నింటిల్లో ముందంజలో ఉన్న మిర్యాలగూడ నియోజకవర్గాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయకపోవడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వంశీ, ఈశ్వర్, అరవింద్, కార్తీక్, సాయికిరణ్, వరుణ్, క్రాంతి, మహేష్, గణేష్, చరణ్, విష్ణు, చందు, సంపత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మానవతా ధృత్పధంతో సేవా కార్యక్రమం

*నార్కట్‌పల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త*



హరిహరులకు ప్రీతి కరమైన కార్తీక మాసం మరియు వెన్నులు వణికించే చలి కాలం ధృష్ట్యా మానవ సేవే మాధవ సేవ అని భావించి చలికి వణుకుతూ వీధులలో, ఆరుబయట కాలం వెళ్ళదీస్తున్న యాచకులకు సహాయార్థం నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ ఈసి సభ్యులు బండారు రాజ్యలక్ష్మి రాంబాబు, దేవహర్షినిలు వారు చలినుండి తమను తాము రక్షించుకునేందుకు వీలుగా దుప్పట్లను అందజేశారు. మతిస్థిమితం లేని యాచకులకు చలి బారినుండి కాపాడేందుకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినందుకు స్థానిక నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ అద్యక్షులు టి.జి.లింగం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాజ్యాంగ లక్ష్యాలకు అనుకూలంగా విద్యావిధానాన్ని ఏర్పాటు చేయాలి

### సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్

*మిర్యాలగూడ రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త*

రాజ్యాంగ లక్ష్యాలకు అనుకూలంగా విద్యా విధానాన్ని ఏర్పాటు చేయకుండా వారి ఇష్టారాజ్యంగా ఈ విద్యా విధానాన్ని అమలు చేయాలని చూస్తున్నారని సిఐటియు రాష్ట్ర నాయకులు, మిర్యాలగూడ మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ డబీకార్ మల్లేష్ అన్నారు. అదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి అయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యే విధంగా విద్యారంగాన్ని అమలు చేయాలన్నారు. ఈ విద్యా విధానం వల్ల





విద్యార్థుల్లో మతతత్వ భావజాల నింపడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రపడుతుందన్నారు. విద్యా సంస్థల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి తరగతి గదిని కలుషితం చేయడానికి ఈ విద్యా విధానం దోహపడుతుందన్నారు. ఈ విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్, జిల్లా కమిటి సభ్యులు జగన్‌నాయక్, వాదూద్, వీరన్న, శ్రవణ్, అకాష్, ఉపేందర్, తరుణ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు క్రాంతికుమార్‌యాదవ్ ఎంపిక

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 20 ప్రభాతవార్త*

డిసెంబర్ 5,6 తేదీల్లో హైద్రాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మిర్యాలగూడ పట్టణం ఈదులగూడెంకు చెందిన విద్యార్థి చిమట క్రాంతికుమార్‌యాదవ్ పాల్గొన్నున్నట్లు పిడి కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో క్రాంతికుమార్(14) సబ్ జూనియర్ రన్నింగ్ విభాగంలో ఉత్తమ ప్రతిభ చాటినట్లు తెలిపారు. హైద్రాబాద్ స్పోర్ట్స్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న క్రాంతి



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల యాదవ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి రన్నింగ్ పోటీలో విజయం సాధించి జాతీయస్థాయికి ఎదగాలన్నారు.

## బెగుపరాయిలో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 20 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు మనువాదులు కోరుకుంటున్నారని, సమాజంలో అట్టడుగున ఉన్న పేదలు, దళితుల సమస్యలపై సమగ్రంగా చర్చించనున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. అదివారం స్థానిక కెవిపిఎస్ కార్యాలయంలో కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటి సమావేశంలో అయన మాట్లాడుతూ డిసెంబర్ 2 నుండి వరకు బీహార్ రాష్ట్రం బెగుపరాయిలో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు



రెమిడాల పరుశురాములు, కోడిరెక్క రాధిక, కోడిరెక్క మల్లన్న, సహాయకార్యదర్శి దైద శ్రీను, దొంత నాగార్జున, పాపారావు, అయోధ్య, దైద జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు

*ఆత్మకూరు ఎస్, నవంబర్ 20, ప్రభాతవార్త*

ఆత్మకూరు మండలకేంద్రం లోని శ్రీ గోదాదేవి చెన్నకేశవస్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి ఏకాదశి రోజు అయిన ఆదివారం భక్తులు శ్రీ సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు ఆచరించారు. సుమారు వందమందికి పైగా సామూహిక వ్రతాలు పాల్గొన్నారు.



## మున్నూరకాపు సంఘం అధ్వర్యంలో సామూహిక వనభోజనాలు

*మిర్యాలగూడ క్రైం, నవంబర్ 20 ప్రభాతవార్త*

పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని అదివారం మిర్యాలగూడ మున్నూరుకాపు సంఘం అధ్వర్యంలో అదివారం సామూహిక వనభోజనాలు నిర్వహించారు. అనంతరం మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వైద్యం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కులస్తుల ఐక్యత చాటేందుకు ప్రతి ఏటా సామూహిక వనభోజనాలు నిర్వహించడం సంప్రదాయన్నారు. పాలక ప్రభుత్వాలు మున్నూరుకాపుల సంక్షేమానికి కట్టుబడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కన్వీనర్ పందిరి వేణు, పట్టణ అధ్యక్షులు కంచి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు సకినాల రవి, వుప్పాల సత్యం, వెంకటనరస్వయ్య, సమీర్, కొండేటి శేఖర్, శ్రీనివాస్, లక్ష్మినారాయణ, గుడిపాటి సైదులుబాబు, అనిత, కొండేటి సరిత తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

**తుంగతుర్తి , నవంబర్ 20, ప్రభాతవార్త**

కార్మికుల సంక్షేమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని టిఆర్ఎస్కెవి నియోజకవర్గ బాధ్యులు గౌడ్ చర్ల సత్యనారాయణ గౌడ్ అన్నారు ఆదివారం మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామం లో భవన నిర్మాణ రంగం పై ఆధారపడి జీవిస్తున్న భవననిర్మాణ కార్మికులను,ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు గారి సహకారం తో నిర్వహించిన భవన నిర్మాణ రంగ కార్మికుల సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రజా, రైతు కార్మిక సంక్షేమామే ధ్యేయం పనిచేస్తున్నదని అన్నారు, శాసన సభ్యులు డా. గాదరి కిశోర్ కుమార్ సూచనల మేరకు నియోజకవర్గం లోని వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులసంక్షేమాన్ని దృష్టి లో ఉంచుకొని ఆయారాంగాలలో లో పనిచేస్తున్న కార్మికుల కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినకార్మిక సంక్షేమ, భీమా పథకాల మీద అవగాహన కల్పిస్తూ వారిని చైతన్య పరుస్తూ అభివృద్ధి ఫలాలను అందరికి అందేలా కృషిచేస్తామని అన్నారు వాటిని సద్వినియోగం చేసుకోవాలిసిన బాధ్యత



యావత్ కార్మిక లోకంపైనే ఉందనిఅన్నారు. కాబ్బటి ప్రతి భవన నిర్మాణ కార్మికుడు విధిగా భావించి లేబర్ ఇన్సూరెన్సు కలిగిఉండాలని, వాలిడిటీ అయిపోయిన వారు రెన్యువల్ చేసుకోవాలనిఅన్నారు , ఈకార్యక్రమంలోగుడిపాటి వీరయ్య,గిఖీళీఐజు భవన నిర్మాణ యూనియన్ నాయకులు మల్లెపాక రాములు. మల్లెపాక దేవయ్య,పార్వతమ్మ గుడిపాటి ఎల్లయ్య, చింతకుంట్ల వెంకన్న గడ్డం సోమేశ్ గడ్డం శ్రీరాములు , పాక వెంకనర్సు, దేవయ్య భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## వెంపటిలో వైభవంగా సామూహిక శివ మహా పడిపూజ

**తుంగతుర్తి, నవంబర్ 20, ప్రభాతవార్త**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలం, అర్థ మండల శివ దీక్ష స్వీకరించిన శివ దీక్ష స్వాములు మండల పరిధిలోని వెంపటి గ్రామంలో గురు స్వామి డాక్టర్ ఎర్ర హరికిషన్ కర్ధమ, ఆలయ ప్రధాన అర్చకులు కాసోజు సోమేశ్వర స్వామి సమక్షంలో వెంపటి శివ స్వాముల ఆధ్వర్యంలో ఆదివారం శాస్త్రోక్తంగా భక్తిశ్రద్ధలతో సామూహిక మహా శివ పడిపూజ, నిర్వహించారు.ఈ పడిపూజ కార్యక్రమం లో వివిధ కైంకర్యాలను మంత్రోచ్ఛారణలతో నిర్వహించారు.ద్వాదశ జ్యోతిర్లింగ పడిపూజ, బిల్వాష్టకం నమకం, చమకం తో కూడిన పంచామృత రుద్రాభిషేకం, పుష్పాభిషేకం, బిల్వ పత్రాలతో బిల్వాష్టక అభిషేక పూజ, మహా నైవేద్య సమర్పణ, మహా మంగళహారతి ప్రత్యేక పూజలతో పాటు పూజ నిర్వహించారు.అనంతరం స్వామివార్లకు నివేదించిన మహా ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, ఎంపిటిసి గుండగాని వీరస్వామి, ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న, మాజీ సర్పంచులు తునికి సాయిలు కొండగడుపుల



నాగయ్య, గురుస్వాములు తప్పెట్ల ఎల్లయ్య, సగ్గం నరసయ్య, తప్పెట్ల సుధాకర్ ,రేగటి లింగయ్య, ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, గోవింద స్వాములు,గ్రామ శివ స్వాములు,వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, మహిళల తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**ఆలేరు టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త**

ఆలేరు నగర పురపాలక 6 వ వార్డు బహదూర్ పేట కు చెందిన, అంకిరెడ్డి కిషన్ , ఇటీవల అనారోగ్యంతో కోరుటూరి రాములు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని బీజేపీ రాష్ట్ర నాయకులు మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పడాల శ్రీనివాస్ వారి కుటుంబాలకు పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్ 5 వ వార్డ్ కౌన్సిలర్ సంగు భూపతి జిల్లా నాయకులు తునికి దశరథ, తోట మల్లయ్య, సముద్రాల కల్పన ఉపాధ్యక్షులు జెట్ట సిద్దులు సీనియర్ నాయకులు జంపాల శ్రీనివాస్, తోట వెంకటయ్య, బందెల సుభాష్, బండ శ్రీను,బీజేవైఎం నాయకులు కొమ్ము శ్రావణ్, గజరాజు ప్రకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైల్వే అండర్ పాస్ పనులు చెప్పటాలని నిరసన

**ఆలేరు టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త**

ఆలేరు పట్టణ కేంద్రంలో గత నాలుగు సంవత్సరాలుగా రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసిన పనులను పనులను పూర్తిచేయాలని కాంగ్రెస్ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిరసన చేపట్టారు. పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆలేరు జనాభా లో సగం మంది గేట్ అవతలి వైపు ఉంటారని వాళ్ల బ్రిడ్జి పూర్తి కాకపోవడంతో వృద్ధులు, స్థానికులు ట్రాక్ దాటుతుండగా తృటిలో రైల్ ప్రమాదాలు తప్పుతున్నాయని, త్వరగా పూర్తి చేయాలని, రేషన్ బియ్యం, మున్సిపల్ ఆఫీస్ లో పనులకు రావాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పది రోజుల్లో పనులు పూర్తి చెయ్యకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు లో రోడ్డు దిగ్బంధనం చేస్తామని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని, మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని,పనులు పూర్తి చేసే వరకు కాంగ్రెస్ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, ఆలేరు మాజీ ఎంపిటిసి ఎండి జైనుద్దీన్, వల్లపు ఉప్పలయ్య, కూళ్ళ నర్సింహులు, మల్లెల శ్రీకాంత్, ఎగ్గిడి మల్లయ్య, బోడా మల్లయ్య, కలకుంట్ల లోకేష్,సుంకరి విక్రమ్, జహంగీర్,జూకంటి సంపత్ ,ఆంజనేయులు,జావేద్, నాగరాజు, కొలనుపాక అధ్యక్షుడు విజేందర్ రెడ్డి,కాసుల బాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

**నూతనకల్, నవంబర్ 20, ప్రభాతవార్త**



యువత స్వయం ఉపాధిని ఎంచుకొని లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేస్తూ వినియోగదారులను ఆకర్షించాలని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గాజుల జీవితసురేందర్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఎస్. రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించి వారిని ఆకర్షించి మన్ననలు పొంది రెస్టారెంట్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూముల వెంకటేశ్వరరావు నెల్లుట్ల కృష్ణ బొడ్డు వెంకన్న జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బియ్యం అందజేసిన టిఎమ్మార్పీఎస్ నాయకులు

**దేవరకొండ, నవంబర్ 20, ప్రభాతవార్త**



పట్టణంలో బంజారా కాలనీకి చెందిన కుక్కల వెంకటయ్య కుటుంబాని ఆదివారం టి ఎమ్మార్పీఎస్ నాయకులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, అనంతరం టి ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేశారు, వెంకటయ్య భార్య ఇటీవలే అనారోగ్యంతో మరణించింది, విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు ఎల్లేష్ మాదిగ తక్షణ సహాయాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని చేసినట్టు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు, దేవరకొండ ఇన్చార్జి దర్శనం శివ, నేరేడు గొమ్ము మండల అధ్యక్షుడు కుక్కల మల్లయ్య, కంబాలపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## బాలరత్న అవార్డు ను అందుకున్న జాగృతి

**ఆలేరు టౌన్, నవంబర్ 20, ప్రభాతవార్త**



ఆలేరు నగర పురపాలక 12 వ వార్డు కు చెందిన బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ కూతురు కేంద్రీయ విద్యాలయంలో అభ్యసిస్తున్న చిరంజీవి జాగృతికి పేరిణి నృత్యంలో రాష్ట్రస్థాయి అవార్డు అయిన బాల రత్న అవార్డును హైదరాబాద్ చిక్కాడపల్లి త్యాగరాయ గాన సభలో ఆదివారం న ప్రధానోత్సవం చేయడం జరిగిందని . వివిధ రంగాలకు చెందిన చిన్నారి కళాకారులతోపాటు జాగృతికి కూడా అవార్డ్ రావడం విశేషం.అని అనంతరం తల్లిదండ్రులను శాలువాతో ఘనం గా సత్కరించరు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ. అవార్డును జాగృతికి రావడం చాలా సంతోషదాయకమని తెలిపారు.

## తెలంగాణ సంస్కృతి ఆచారాల్లో భాగం వనభోజనం

### విద్యుత్ శాఖ మంత్రి గుంత కండ్ల జగదీశ్ రెడ్డి

*సూర్యాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త*



తెలంగాణ సంస్కృతి ఆచారాల్లో వన భోజనం భాగమని విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని దురాజ్ పల్లిలో గల మున్నూరు కాపు భవనంలో సూర్యాపేట జిల్లా మున్నూరు కాపు మహాసభ కార్తీక మాస వనభోజన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. చైతన్యానికి ప్రతీక వనభోజన మహాసభ అని, అందరూ కలిసి మంచి చెడులు తెలుసుకొని వనదేవతలను ఆరాధించడమే వన భోజనము మహాసభ అన్నారు. గతం కంటే ఎక్కువగా పంటలు పండాలని, వచ్చే సంవత్సరం మరింత పంటలు బాగా పండి ప్రజలందరూ ఆనందంగా ఉండాలని కోరారు. కార్తీక మాస వనభోజన మహాసభ సంస్కృతి సాంప్రదాయాల్లో భాగమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మోహన్ రావు, పెద్దిరెడ్డి రాజా, దంతాల వీరయ్య, మిరియాల కృష్ణమూర్తి, గాలి శ్రీనివాస్, గాలి వెంకటేశ్వర్లు, రామసాని శ్రీనివాస్ నాయుడు, రామసాని రమేష్, ఉప్పు శ్రీనివాస్, భాగ్యశ్రీ వెంకన్న,దేగల రమేష్, తోతుకు మోహన్ రావు,మాదంశెట్టి వీరన్న, పిట్టల వెంకటేశ్వర్లు, మానేపల్లి లక్ష్మయ్య, దండి రమేష్, దండి నాగేశ్వరరావు, మట్టపల్లి రాధాకృష్ణ, మోహన్ రావు, ఎలిమినేటి అభినయ్, గట్టు అశోక్, కందుల తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## రజకుని ఇంటిని కూల్చడం దుర్మార్గం

*సూర్యాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త*



చేతిలో అధికారం ఉంది కదా అని ఏదైతే అది చెలాయించొచ్చు అనుకొని సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ మున్సిపాలిటీ పరిధిలో అధికార పార్టీ ఎంపీపీ అయిన గూడేపు శ్రీనివాస్ ఇల్లును హుజూర్ నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నిర్దాక్షిణ్యంగా కూల్చివేయించడం అమానుషం అని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు నాగయ్య అన్నారు. స్థానిక కుడకుడ రోడ్డు లోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద హుజుర్నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి ఆయన మాట్లాడుతూ, రజక కులంలో పుట్టి అంచలంచలుగా ఎదగడం చూసి ఓర్వలేక కొత్తగా నిర్మాణం చేసుకుంటున్న ఇంటిని అధికారులతో కూల్చి వేయించడం దారుణం అన్నారు . ఎమ్మెల్యే తన సామాజిక వర్గానికి చెందిన ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ని వేరే చోటు నుంచి హుజుర్నగర్ కు స్పెషల్ ఆఫీసర్గా రప్పించుకుని ఈ దారుణానికి ఒడిగట్టించారన్నారు. ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అధికారులతో నాకు అన్ని అనుమతులు ఉన్నవి అని చెప్పినా వినిపించుకోకుండా జెసిబి లతో ఇంటిని కూల్చేస్తుంటే అడ్డుపడ్డ ఎంపీపీ శ్రీనివాసును అతి దారుణంగా అందరూ చూస్తుండగా ఒక ప్రజా ప్రతినిధి అని చూడకుండా ఈడ్చుకుంటూ పోయి పోలీస్ స్టేషన్లో పెట్టడం మన్నారు. అక్కడ ఉన్న తన బంధువులను కూడా నిర్బంధించడం చూస్తుంటే ఇది ప్రభుత్వ పాలనా? లేక రాక్షస పాలనా? అనారు. ఇంతటి దారుణానికి, దౌర్జన్యానికి ఒడిగట్టటానికేనా హుజుర్నగర్ నియోజకవర్గం ప్రజలు నిన్ను ఓట్లు వేసి గెలిపించుకుంది అన్నారు. ఇంతటి దారుణం జరుగుతుంటే మంత్రులు ముఖ్యమంత్రి చూస్తూ ఊరుకోవడం సబబు కాదు అన్నారు. ఇప్పటికైనా ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ పై పెట్టిన అక్రమ కేసుల్ని ఎత్తివేసి, అతనికి నష్టపరిహారం చెల్లించాలి. ఈ దుశ్చర్యకు పాల్పడిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, వారిపై కేసులు నమోదు చేయాలి. తెరవెనక ఉండి నడిపిస్తున్న శానంపూడి సైదిరెడ్డిని ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చాకలి ఎస్సీ సాధన సమితి సూర్యాపేట పట్టణ ఉపాధ్యక్షులు ఏనుగంటి లింగయ్య, అక్కెనపల్లి శ్రీను, జీడిమెట్ల రాంబాబు, మైలారపు మల్లయ్య, వెంకన్న, సట్టు లింగయ్య, సట్టు హరిప్రసాద్, సట్టు జీవన్ ప్రసాద్, ఎల్లయ్య తాడూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేసి క్రీడా కారులకు బాసటగా నిలవాలి

*సూర్యాపేట, నవంబర్ 20, ప్రభాతవార్త*



తెలంగాణ క్రికెట్ అసోషియేషన్ సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో ఆది వారము రోజు పట్టణంలోని ఎస్.వి.డిగ్రీ కళాశాల మైదానంలో నల్గొండ -సూర్యాపేట జిల్లాల మధ్య అండర్ -14 క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ము ఖ్య అధితి గా ఉమ్మడి నల్లగొండ జిల్లా సీనియర్ క్రికెట్ క్రీడా కారుడు ,34 వ వార్డు కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ గారు పాల్గొని క్రికెట్ మ్యాచ్ని ప్రారంభించారు. ఈ సంధర్బంగా క్రికెట్ మ్యాచ్ కు మంచి గుర్తింపు వున్నదని క్రీడాకారులను ప్రోత్స హించాలసిన బాధ్యత అందరి పై ఉన్నదన్నారు,క్రీడాకారులకు కావలసిన మౌళిక సదుపాయాలు ,క్రీడా ప్రాగణము ,సూర్యాపేట జిల్లా కు స్పోర్ట్స్ స్కూల్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోషియేషన్ హెడ్ కోచ్ వి.సుధాకార్,సీనియర్ క్రికెటర్స్ ఎస్.కె.వుస్మాత్ ,సునీల్ ,మణికంఠ,హాలామిన్, క్రీడా కారులు. నల్గొండ క్రీడా కారుడు సిద్ధార్ధ 33 రన్స్ ,సూర్యాపేట క్రీడా కారుడు సాయి యెష్వంత్ 41 రన్స్ చేశారు. నల్గొండ టీం విజయం సాధించినది.

## గాడి తప్పుతున్న ఉపాధ్యాయులు

*మోతె, నవంబర్ 20, ప్రభాతవార్త*

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులు చేయవలసిన ఉపాధ్యాయులు తమ ప్రవర్తనతో గాడి తప్పుతున్నారు. గతంలో ఎస్ఎస్సి పరీక్షల సందర్భంగా విద్యార్థినిపై అఘత్యం చేసిన విషయం మరువక ముందే సూర్యాపేట జిల్లా కేంద్రంలో నెంబర్ 2 స్కూల్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు వచ్చిన బీఈడీ చాత్రపాధ్యాయురాలతో ఫోన్లో అసభ్యంగా మాట్లాడుతున్న విషయం ఉపాధ్యాయురాలు తల్లి తల్లిదండ్రులకు తెలియజేయడంతోడి .దీంతో ఉన్నతాధికారులు ఆ ప్రధానోపాధ్యాయున్ని సస్పెండ్ చేయడం జరిగింది. ఇది మరువక ముందే తాజాగా సూర్యాపేట జిల్లా మోతే మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో కొన్ని నెలలుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అదే పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయురాలతో పాఠశాల విద్యార్థుల ముందు తరగతిలోకి వెళ్లి ఆశ్లీలతకు పాటుపడుతున్నారు . చిన్నపిల్లల ముందే విద్యార్థులను కాపలా ఉంచి బడిలో బరితెగిస్తున్నారు .దీంతో విద్యార్థులు తాము ఆ పాఠశాలలో చదవలేమని ఆ ఉపాధ్యాయులు మాకొద్దంటూ తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు .దీంతో ఇటీవలె ప్రధాన ఉపాధ్యాయుడు ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో పాఠశాలలో అనైతిక కార్యక్రమాలకు పాల్పడుతున్న మీరు పాఠశాలకు రావద్దంటూ సమావేశంలో తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడిని నిలదీసి హంగామా సృష్టించారు. ు .అయినప్పటికీ ఆ పాఠశాల ఉపాధ్యాయుని మీరు చూశారా మీ దగ్గర ఆధారాలు ఉన్నాయా ఉంటే ఫిర్యాదు చేసుకోండి అంటూ చెప్పడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు .దీంతో ఆ గ్రామంలో ఎక్కడ చూసినా పాఠశాలలో జరుగుతున్న అనైతిక కార్యక్రమాల గురించి చర్చ జోరుగా జరుగుతుంది. పాఠశాలల ను పర్యవేక్షించాల్సిన జిల్లా విద్యాధికారి కస్తూర్బా స్కూలు మహిళా ఎస్ఓ తో మాట్లాడిన మాటల తో వివాదంలో చిక్కుకున్నారు. ఆడియో టేపు మహిళ ఎస్ ఓ తో చాలా సన్నిహితంగా మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిని తిట్టుతూ నీకు అండగా ఉంటాను అంటూ అక్రమాలకు పాల్పడిన మహిళా ఎస్ ఓ తో మాట్లాడిన మాటలు సామాజిక మాధ్యమాలలో ఆడియో వైరల్ అవుతుంది. పాఠశాలలను పర్యవేక్షణ చేయవలసిన డీఈఓ పరిస్థితి ఇలా ఉంటే ఉపాధ్యాయుల పరిస్థితి ఇంకా అద్వానంగా మారిందని,ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి జరిగిన సంఘటన పై విచారించి డీఈవో ను, ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు



## దుప్పట్లు పంపిణీ

*ఆలేరు టౌన్, నవంబర్ 20,*



ప్రభాతవార్త ఆలేరు పట్టణానికి చెందిన ప్రదీప్ బీరుకూరి వృత్తి రీత్యా నైజీరియాలో ఉంటూ , బిరుకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సొంత ఇల్లు లేకుండా, రోడ్డుకు ఇరువైపులా నివసిస్తున్న యాచకులకు 50 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో నేరాళ్ల పరమేశ్వర్,ఆలూరి ప్రార్థంత్,గన్నాపురం గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రత్యేక పూజలు

*అనంతగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన అనంతగిరి గుట్టపై నూతనంగా నిర్మించినటువంటి అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప పడిపూజా కార్యక్రమంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, ఆలయ ట్రస్టు చైర్మన్ కొండపల్లి వాసు, కాంగ్రెస్ నాయకులు దేగ కొండయ్య, ముత్తినేని కోటేశ్వరరావు, గరిడేపల్లి సైదులు, వీరబాబు, అయ్యప్ప దీక్షదారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం

*అనంతగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన వేముల ప్రకాశం ఇటీవల మృతి చెందడంతో ఆదివారం భాదిత కుటుంబాన్ని గ్రామానికి చెందిన టిడిపి నాయకులు శీలం నాగేంద్రబాబు పరామర్శించి రూ. 4 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాగేంద్రబాబును ఖానాపురం, వెంకట్రాంపురం గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐతనబోయిన వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మి, కంటు నరసయ్య, శీలం శ్రీను, సత్యనారాయణ, రేవల్లె కృష్ణ, కొండపల్లి రవి, శీలం రామకృష్ణ, కొరివి పిచ్చయ్య, శీలం రాము, మధు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జన సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*మునగాల, నవంబర్ 20 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన వారిని ఆదుకునేందుకు గాను మునగాల రెడ్డి జన సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ ం అందించేందుకు గాను రూ. 1.50 లక్షలు అందించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జానకిరెడ్డి, రవీందర్రెడ్డిలు తెలిపారు. అదే విధంగా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేయడంతో పాటు ప్రభుత్వం తరపున ఎక్స్గ్రేషియా త్వరగా ఇప్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

## రామాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

అనంతగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలోని రామాలయంలోని కార్తీక మాసంలో ఉత్తరా నక్షత్రాన్ని పురస్కరించుకుని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను పురోహితులు సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు సూర్యనారాయణశర్మ కార్తీక మాసంలో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించడం కలిగే ప్రయోజనాలను భక్తులకు వివరించారు. ఎంతో భక్తిశ్రద్ధలతో కార్తీక మాసంలో పూజలు నిర్వహిస్తే పుణ్యం లభిస్తుందని, సత్యనారాయణ స్వామి అనుగ్రహం ఉంటుందని తెలిపారు. వ్రతానికి సంబంధించిన కథలను వివరించి ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎ పిపి మండూరు వెంకటేశ్వర్లు దంపతులు, నేరెళ్ల



శ్రీనివాసరావు దంపతులు, నెమ్మాజి సాయిరాం దంపతులు, కేశగాని శ్రీరామ్ దంపతులు, దేవాలయ చైర్మన్ వెంకటేశ్వరరావు, దాముటూరి పార్వతి సత్యనారాయణ, స్వరూప, సరళ, సంధ్య, రాధిక, పగిడి లక్ష్మి, అనసూర్యమ్మ, భారతి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల సామూహిక వనభోజన మహోత్సవం

నడిగూడెం, నవంబర్ 20 ప్రభాతవార్త

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వల్లాపురం గ్రామంలో ఆదివారం సామూహిక వన భోజన మహోత్సవాన్ని నిర్వహించారు. మండలంలోని ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక దేవాలయాల్లో ప్రత్యే క పూజలు చేపట్టారు. అభిషేకాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. కానుకలు సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ఐకతమ్యంతో ఉండి సమస్యలను సాధించుకోవాలన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పవిత్రమైన కార్తీక మాసంలో సామూహిక వన భోజనాలు



నిర్వహించుకోవడం పుణ్య ఫలితాలు కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి బండారు రాజా, వెంపటి వెంకటేశ్వరరావు, రామారావు, వంగవీటి శ్రీనివాసరావు, చల్లా ప్రకాష్‌రావు, మండల అధ్యక్షుడు నూనె నాగన్న, వంగవీటి శేఖర్, బుస్సా మహేష్, వందనపు మోహన్‌రావు, హనుమంతరావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో పుస్తక ప్రదర్శన

నడిగూడెం, నవంబర్ 20 ప్రభాతవార్త

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పాఠశాల గ్రంథాలయంలో ఆదివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. వివిధ రకాల పుస్తకాలను ప్రదర్శనలో ప్రదర్శించారు. జనరల్ నాలెడ్జ్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, అంబేద్కర్ జీవిత చరిత్ర, ఎన్‌సిఈఆర్‌టి, గణితం, సైన్స్ పుస్తకాలతో పాటు ప్రముఖుల జీవిత చరిత్రలు, కథల పుస్తకాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తిలకించి గ్రంధాలయ వారోత్సవాల ప్రాధాన్యతను తెలుసుకున్నారు. గ్రంధాలయ అధికారి సిహెచ్. నాగరాజు మాట్లాడుతూ పుస్తక పఠనం విద్యార్థుల్లో మనో వికాసానికి, విజ్ఞానాభివృద్ధికి ఎంతగానో



తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయమ్మ, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలి

నడిగూడెం, నవంబర్ 20 ప్రభాతవార్త

ఎఐటియుసి జిల్లా రెండవ మహాసభలు ఆదివారం మండల కేంద్రమైన నడిగూడెంలో ముగిశాయి. నూతన ఎఐటియుసి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మూడవసారి మేకల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని, సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. రెండు రోజుల పాటు నడిగూడెంలో జిల్లా సభలు ఎంతో ఘనంగా జరిగాయన్నారు. మొదటి నుండి మునగాల పరగణా ఉద్యమాలకు పుట్టినిల్లు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సభల విజయవంతానికి సహకరించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మండల ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల మండలంలో



సభ నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించారన్నారు. మహాసభల నిర్వహణ కమిటీ సభ్యులను శ్రీనివాసరావు అభినందించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మండల నాయకులు మహ్మద్ అఫ్జల్, పల్లపు శ్రీనివాస్, మేరె ధనయ్య, దేవరంగుల వీరన్న, పసుపులేటి మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కోదాడ టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త

గ్రంధాలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం 55వ జాతీయ గ్రంధాలయ వారోత ్సవాల ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రంధాలయాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. గ్రంధాలయాలకు పక్కా భవనాలు, పుస్తకాలు, మౌళిక సదుపాయాలు, సిబ్బంది నియామకం వంటి చర్యలను చేపట్టిందన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంధాలయాల్లో మంచి విలువైన పుస్తకాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. ప్రతి ఏడాది ప్రభుత్వం గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గ్రంధాలయ అభివృద్ధికి సహకరిస్తున్న గ్రంధాలయ చైర్మన్ రహీంను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత ్యబాబు, తిరుమలగిరి రాధాకృష్ణ, గరిడేపల్లి లక్ష్మణ్‌రావు, మెట్టెల నరేష్, మార ్గపుడి రామకృష్ణ, చలిగంటి వెంకట్, సంగిశెట్టి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థినిలు

అనంతగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలోని పాఠశాలలో సరైన మరుగుదొడ్లు లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారని జై భీమ్ మహిళా కన్వీనర్ వెంపటి నాగమణి ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలో సరైన వసతులు కూడా లేవని, పరిశుభ్రతను పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలోని మరుగుదొడ్లు సరైన రీతిలో లేవని, కొన్ని మరుగుదొడ్లకు తాళాలు వేశారని, ఉన్న మరుగుదొడ్లలో నీటి సదుపాయం లేదని ఆరోపించారు. మరుగుదొడ్ల చుట్టూ శ్యామ కూడుకుని ఉందని, దీని ద్వారా విషపురుగులు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి సరైన నిధులు కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో మరుగుదొడ్లకు డోర్లు లేవని, బాలికలు వాష్ రూమ్‌కు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

## పవిత్రతకు మారు పేరు కార్తీక వన భోజనాలు

కోదాడ టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త

పవిత్రతకు మారు పేరు కార్తీక వన భోజనాలు అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు పద్మావతిరెడ్డి, శ్రీరాం తాతయ్యలు అన్నారు. ఆదివారం పట్టణంలోని రామిరెడ్డిపాలెం మామిడి తోటలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య వనభోజన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్తీక మాసంలో ఆధ్యాత్మికకు మారుపేరు అన్నారు. చెట్ల కింద సామూహికంగా వన భోజనాలు చేయడం ఆరోగ్యంతో పాటు ఐక్యత, స్నేహభావాలు కలుగుతాయన్నారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పైడిమర్రి నారాయణరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, మాజీ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పైడిమర్రి సత్యబాబు, ఒరుగంటి వెంకటబ్రహ్మం, గాదంశెట్టి శ్రీనివాసరావు, గరిణె శ్రీధర్, చారుగండ్ల రాజశేఖర్, యాదా సుధాకర్, చెన్నకేశవరావు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

కోదాడ రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలకు తాము, పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. ఆదివారం ఆమె మండల పరిధిలోని రెడ్లకుంటలో నెట్టెం జగన్, దొరకుంటలో ఇటీవల మృతి చెందిన పాశం రవికుమార్, నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. వారి మృతి పట్ల ఆమె సంతాపం వ్యక్తం చేశారు. అన్ని విధాలుగా తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, శ్రీనివాసరావు, రామారావు, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, సురేష్, సోందుసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధి కారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం ఆందోళనకు సిద్ధం

**మునగాల, నవంబర్ 20 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాద మృతులు, క్షతగాత్రులకు సరైన న్యాయం చేయడం కోసం, మండలంలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న జాతీయ రహదారి, సర్వీస్ రోడ్డు పనుల నిర్మాణం గురించి, ప్రభుత్వ వైద్యశాల సమస్యలపై రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఆవిర్భవించిన మునగాల జనవేదిక ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమస్యల పరిష్కారం కోసం మునగాల జన వేదిక ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమని సమావేశంలో పేర్కొన్నారు. నేడు సమస్యల సాధన కోసం స్థానిక ప్రభుత్వ వైద్యశాల నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర, 22న సంతకాల



సేకరణ, 23న ప్రజాప్రతినిధులు, అధికారులకు బహిరంగ లేఖలు రాయడం, 24న స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజా, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మా తండాలో మా రాజ్యం సాధించుకుందాం

**కోదాడ రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త**

మా తండాలో మా రాజ్యం సాధించుకుందామని తెలంగాణ లంబాడి సేవ సమితి జాతీయ అధ్యక్షుడు సంజీవ నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని దేగ బాబు ఫంక్షన్ హాల్‌లో టిఎల్ఎస్ఎస్ నంగార భేరి రాష్ట్ర సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలు అమలు చేయాలని, 317 జీవోను సవరించి జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలన్నారు. గిరిజన తండా పంచాయితీలను రెవిన్యూ పంచాయితీలుగా గుర్తించాలన్నారు. పేద గిరిజనులకు ఐదెకరాల భూమిని పంపిణీ చేయాలని, గిరిజన బంధును ప్రకటించాలని, ఫిబ్రవరి 15న సేవాలాల్ జన్మదినాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై పోరాడేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని



తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు సైదులు నాయక్ మాట్లాడుతూ అందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బదావత్ సైదులు నాయక్, సినీ నటుడు రాజీవ్ చౌహాన్, పందిరి నాగిరెడ్డి, అఫ్జల్, పద్మభాయి, పీకానాయక్, స్రవంతిభాయి, రమేష్ నాయక్, హరిచందన్, స్వాతిభాయి, మాన్‌సింగ్, విజయభాయి, శారదాబాయి, బుజ్జి. లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉండాలి

**కోదాడ రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త**

ముదిరాజ్ కులానికి ఎక్కడా మచ్చ తేకుండా గౌరవం తీసుకువస్తానని మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ముదిరాజ్ కులస్తుల వనభోజనాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తన ఎదుగుదలను చూసి ఓర్వలేక తన గౌరవానికి భంగం కలిగించే విధంగా నెట్టి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తరువాత జరిగిన యుద్ధంలో ధర్మం గెలిపించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా దేశ విదేశాల నుండి కూడా తనకు మద్దతు పలికి అండగా నిలిచారన్నారు. తెలంగాణ బిడ్డగా శక్తి ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తానన్నారు. మరో ముఖ్య అతిధిగా పాల్గొన్న టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్‌లు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రాజ్యాధికారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ముదిరాజ కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బండా ప్రకాష్, కాంగ్రెస్ నాయకురాలు మొగిలి సునీతారావు, భాషబోయిన భాస్కర్‌రావు, రామయ్య, సత్తయ్య, వీరయ్య, చిలకా రమేష్, శ్రీను, రామయ్య, ఉపేందర్, బాబు, శంకర్, మామిడి రాములు, మూర్తి శ్రీను, గుండ్లపల్లి వెంకన్న, చొప్పరి శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## భాదితులను పరామర్శించిన ఈటెల

**మునగాల, నవంబర్ 20 ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కుటుంబాలను ఆదివారం హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప దేవాలయంలో నిర్వహించిన పడిపూజకు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమన్నారు. ఘోర ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. క్షతగాత్రులకు కూడా మెరుగైన వైద్య సేవలందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. 65వ నెంబర్ జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి అండర్ పాస్‌లు ఏర్పాటు చేయాలని, ప్రమాద స్థలాల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, జిఎంఆర్ సంస్థ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టే విధంగా స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. అనంతరం మృతుల కుటుంబాలకు రూ. 20 వేల చొప్పున మొత్తం రూ. 1.20 లక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతకాయల ఉపేందర్, జిల్లా బిజెపి అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, కనగాల నారాయణ, ఓర్సు వేళంగిరాజు, భద్రంరాజు కృష్ణప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బంగారు మైసమ్మ జాతర

**మఠంపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త**

మండలంలోని మంచా ్యతండలో కొలువై ఉన్న బంగారు మైసమ్మ తల్లి పెద్దపోలి జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. రెండు సంవత్సరాలకొకసారి జరిగే ఈ జాతరను భక్తులు ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ వస్తుంది. స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు జాతరకు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. అనంతరం పూజా కార్య క్రమాలలో పాల్గొని మాట్లాడుతూ జాతరలో పాల్గొనడం సంతోషంగా ఉందని, భవిష్యత్‌లో దేవాలయాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఫిజియో థెరపీ కోసం యువకునికి ఆర్థిక సహాయం

**చింతపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త**



చింతపల్లి మండలపరిధిలోని నెల్వలపల్లి గ్రామానికి చెందిన గార్లపాటి రాజమల్లయ్యకు కొద్దిరోజుల క్రితం బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చి హైద్రాబాద్‌లోని హోమియో ఆస ్పత్రిలో ఆపరేషన్ చేయగా డిశ్చార్జ్ అనంతరం ఇంటికి చేరుకున్నాడు. ఆ యువకునికి నేటికి సరిగా మాటలు రాకపోవడంతోపాటు చేయి, కాలు పని చేయకపోవడంతో ఫిజియోథెరపీ చేయించాలని వైద్యులు సలహా ఇచా ్చరు. నిరుపేద కుటుంబానికి చెందిన యువకుడి ఆర్థిక ఇబ్బందికి కావడంతో నెల్వలపల్లి ఉప సర్పంచ్ పోలగోని శారద వినోద్‌గౌడ్ వారి కుటుంబ పరిస్థితిని శ్రీపగడాల కనకయ్య మెమోరియల్‌ఫౌండేషన్ చైర్మన్ ముత్తును కలిశారు. వెంటనే స్పందించిన చైర్మన్ పగడాల ముత్తు ఆదివారం గ్రామానికి వెళ్లి ఆ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థికసహాయం చేశారు. ఈ సందర ్భంగా వారు అందించిన ఆర్థిక సహాయానికి ఆ రాజమల్లయ్య కుటుంబ సభ్యులు చైర్మన్ ముత్తుకు ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో వీరి వెంటవైస్ చైర్మన్ మాద్గుల శిరీష, ఫౌండేషన్ సభ్యులు మొగిలి కిషన్, పాపయ్య, ల క్ష్మణ్, మల్లికార్జున్, రాము, కిషన్ వినోద్‌గౌడ్, ఎం.మల్లేపల్లి సర్పంచ్ వెంకటయ్య తదితరులున్నారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం ఇరవేణి గ్రామానికి చెందిన ఒగ్గు శ్రీను తండ్రి లాలయ్య గత కొన్ని రోజుల క్రితం సెంట్రింగ్ పని చేస్తూ కాలు జారి పడిపోవడంతో కాళ్లు, చేతులు విరిగాయి. దీంతో కుటుంబం పరిస్థితిని తెలుసుకొని శ్రీపగడాల కనకయ ్య ఫౌండేషన్ చైర్మన్ ముత్తు వారికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా లాలయ్య కుటుంబం చైర్మన్ ముత్తుకు కృతజ ్ఞతలు తెలియజేశారు.



## కాసాని జ్ఞానేశ్వర్‌కు ఘన స్వాగతం

**హుజూర్‌నగర్ నవంబర్ 20 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు హుజూర్‌నగర్ తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. ముదిరాజుల కార్తీక వనభోజన కార్యక్రమానికి కోదాడ వచ్చిన ఆయనకు హుజూర్‌నగర్ తెలుగు తమ్ముళ్లు పూలమాలలువేసి బోకేతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులుమండవ వెంకటేశ్వర్లు, మఠంపల్లి మండలపార్టీ అధ్యక్షులు మాలోతు నాగునాయక్, గరిడేపల్లి మండలపార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య ముదిరాజ్, ఎస్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు వెంకటరావునాయక్, మైనార్టీ సెల్ రా ష్ట్ర కార్యదర్శి ఎస్‌కె.మస్తాన్, సీనియర్ నాయకులు కొమ్మగాని వెంకటేశ్వర్లుగౌడ్, బిసి సెల్ రాష్ట్ర నాయకులు గుండు వెంకటేశ్వర్లుగౌడ్, తెలుగు యువత నాయకులు తురక గోపి ముదిరాజ్, పెండెం అంజయ్యగౌడ్, నరేష్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాయత్రి మహాయజ్ఞం

**మునుగోడు రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త:**

మునుగోడు మండల పరిధిలో పలివెల గ్రామంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ వీరాంజనేయ స్వామి గాయత్రి యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి దంపతులు హాజరై మాట్లాడుతూ ఆంజనేయస్వామి కృపతో పాడి పంటలు మంచిగా పండాలని గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారని తెలియజేశారు. హనుమాన్, అయ్యప్ప భక్తులు హోమం ఘనంగా నిర్వహించారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులకు గురుస్వామి ఆనగంటి చంద్రశేఖర్,

# టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

## 2024లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే అధికారం

## మాజీ ఎమ్మెల్యే బాలునాయక్



*చింతపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త*

చింతపల్లి మండలపరిధిలోని తీదేడు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇడమోని శ్రీను టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో కా ంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వీరిని ఎమ్మెల్యే శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సర్పంచ్కాయితి జితేందర్రెడ్డి గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనులకు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఆ పార్టీలో చేరుతున్నట్లుశ్రీను పేర్కొనా న్నరు. ఈ సందర్భంగా దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో 2024లో టిఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. వేలాది మంది విద్యార్థుల బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణను కుటుంబ పాలన చేతిలో బందీ అయిందని, త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆ బందీల నుండి తెలంగాణను విముక్తి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంసిద్ధ మవుతున్నారన్నారు. వేలాది కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న ముఖ్యమ ంత్రి కెసిఆర్, వారి కుటుంబ పాలనను అంతమొందించే కాలం ఆసన్నమైందని వారన్నారు. నేటి వరకు తెలంగాణ యువతకు మొండిచేయి చూపిన ముఖ్యమంత్రి కెసిఆర్కు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రాబోయే 2024లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యోన్ముఖులై సైనికులుగా పోరాడి కాంగ్రెస్ జెండాను ఎగరవేయడం ఖాయమన్నారు. పార్టీలో ఉన్న ప్రతికార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటుందన్నారు. ఏ కార్యకర్తపై ఈగ వాలినా క్షమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట తీదేడు సర ్పంచ్ కాయితి జితేందర్రెడ్డి, మాజీ సర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్పార్టీ జిల్లా నాయకులు షేక్ బాలేమియా, కల్లు శ్రీను, జిల్లా నాయకులు దాసరి మారయ్య, రామావత్ శ్రీను, హనుమ, నేలపట్ల మురళి, మల్లేష్, ఐఎన్టియుసి జిల్లా నాయకులు మర్రు పాండురంగారావు తదితరులున్నారు.

# మెడికల్ సీటు సాధించిన విద్యార్థికి ఘన సన్మానం

*చింతపల్లి నవంబర్ 20 ప్రభాతవార్త*

చింతపల్లి మండలకేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ్మడియట్ వరకు చదివి మెడికల్ సీటు సాధించినమండలపరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన ఆరెకంటి జంగయ్య కుమారుడు ఆరెకంటి లెనిన్ మెడికల్ సీటు సాధించడం పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఆ విదా ్యర్థిని ఘనంగా సన్మానించారు. నిరుపేద కుటుంబానికి చెందిన దళిత విద్యార్థి పట్టుదల, క్రమశిక్షణతో కష ్టపడి మెడికల్ సీటు సాదించడం పట్ల పలువురు అభినందించారు. మోడల్ పాఠశాల నుండి మొట్ట మొదటిసారిగా లెనిన్ సీటు సాధించడం ఎంతో గర్వకారణమని పాఠశాల ప్రిన్సిపాల్ రైసున్నీసా బేగం, సర ్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపిటిసి సదానందం, ఎల్లంకి వరలక్షి ్మ, అశోక్, ఎస్ఎంసి చైర్మన్ యాచారపు భిక్షమయ్య, మోడల్ పాఠశాల విదా ్యర్థినీ విద్యార్థులు పాఠశాలబృందం విద్యార్థి లెనిన్కు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయ సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపల్లెనా అత్మగౌరవ జెండాను ఎగురవేయాలి



*తిరుమలగిరి సాగర్, నవంబరు 20, ప్రభాతవార్త:*

పల్లెపల్లెనా అత్మగౌరవ జెండాను ఎగురవేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు పిడిగం నాగయ్యముదిరాజ్ అన్నారు. అదివారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ మత్స్యకారుల దినోత్సవ జెండా అవిష్కరణ పోస్టర్, కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో నవంబరు 21వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా పల్లెపల్లెనా ముదిరాజ్ మహాసభ జెండాలను ఎగురవేయాలని తద్వారా అత్మగౌరవ నినాదం నింగి నేల దిగ్విజయంగా చాటి చెప్పాలన్నారు. ముదిరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు కొలువుల విష్ణు ముదిరాజ్, మహాసభ నాయకులు మండాది కాశయ్య ముదిరాజ్, నార్ల శ్రీను ముదిరాజ్, వాకిటి రామకృష్ణ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి జయంతి

*చండూరు టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త*

దివంగత మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు పాల్వాయి గోవర్ధన్రెడ్డి 86వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాల్వాయి గోవర్ధన్రెడ్డి కాంస్య విగ్రహానికి పాలా ్వయి స్రవంతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్నాయక్, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చలమల కృష్ణారెడ్డి తదితర నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్రవంతిరెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యేగా, మాజీ మంత్రిగా గోవర్ధన్రెడ్డి చేసిన సేవలను ఆమె గుర్తు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోము లింగస్వామి, నెలకంటి రవికుమార్, మేకల సాగర్రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పంపిణీ

*నల్లగొండ టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త*

గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించి ఫిజికల్ పరీక్షలకు శిక్షణ పొందుతున్న సుమారు 1500 మంది అభ్యర్థులకు ఐదవ రోజు ఆదివారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ నాయకులు దుబ్బ అశోక్ సుందర్, అయితగాని స్వామిగౌడ్, నాగులవంచ వెంకటేశ్వరరావు, నూనె రవీందర్, మైనార్టీ నాయకుడు హన్ను, పాదూరి ఇంద్రసేనా రెడ్డి, పిఎ రాంప్రసాద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తృటిలో తప్పిన పెను ప్రమాదం

## ట్రాక్టర్‌ను ఓవర్‌టేక్ చేస్తూ ఢీకొట్టిన ఆర్టీసి బస్సు



*వేములపల్లి, నవంబర్ 20 ప్రభాతవార్త:*

ట్రాక్టర్ను ఓవర్టేక్ చేయబోతు ఆర్టీసి బస్సు ట్రాక్టర్ను ఢీకొనగా ట్రాక్టర్ పల్టీకొట్టగా ఆర్టీసి బస్సు రోడ్డ ు డివైడర్ను దాటి అవతలి వైపు చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన సంఘటన మండల శివారులోని అద్దంకి - నార్కట్పల్లి రహదారిపై శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిలా ్ల గరిడేపల్లి మండలంలోని కల్మలచెర్వుకు చెందిన రైతు సల్ల నర్సయ్య తన పంటను నూర్పిడి చేసి ధాన్యాన్ని తన ట్రాక్టర్ ద్వారా డ్రైవర్ ఉప్పల ప్రసాద్తో కలిసి మండలంలోని శెట్టిపాలెం గ్రామ శివారులో గల లక్ష్మిగణపతి మిల్లుకు తరలించారు. ధాన్యం విక్రయించుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా శెట్టిపాలెం గ్రామశివారులోని సాయిరమణ మిల్లు సమీపంలో నార్కట్పల్లి - అద్దంకి రహదారిపై వెళ్తుండగా అదే సమయానికి నల్లగొండ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్లుతున ్న మిర్యాలగూడకు చెందిన బస్సు ట్రాక్టర్ను ఓవర్టేక్ చేస్తున్న క్రమంలో ట్రాక్టర్ ట్రక్కును బలంగా ఢీకొనగా ట్రాక్టర్ పల్టికొట్టి తిరిగి పడిపోగా ఆర్టీసి బస్సు సైతం డివైడర్ను ఢీకొని రోడ్డు అవతలకి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో ట్రాక్టర్పై ఉన్న రైతు నర్సయ్యకు స్వల్ప గాయాలు కాగా డ్రైవర్ ప్రసాద్కు, బస్సులో ఉన ్న సుమారు 12మందికి ఏలాంటి గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు.

# కోట మైసమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

*నిడమనూరు, నవంబర్ 20 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఇండ్ల కోటయ్యగూడెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ కోట మైసమ్మ అమ్మవారి బ్రహ్మోత్స వాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్స వాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొకు ్కలు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, ప్రాత:కాల పూజ, సర్వదర్శనం, గణపతి పూజ, పంచగవ్యం, మండపారాధనలు, చండీ పారాయణం, మూలమంత్ర హోమములు, చండీహోమం, మహాపూర్ణాహుతి, కుంభ ప్రోక్షణ, అలంకరణ, మహా నివేదన, నీరాజనం కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టీ సిహెచ్. ఆంజనేయులు, ఈవో ఎస్. నవీన్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

*మర్రిగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త*

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లపై కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్లో వట్టిపల్లి హనుమంతు అధ్యక్షతన నిర్వహించిన సిఐటియు మండల 6వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత దేశ కార్మిక వ్యతిరేక వర్గం అనేక త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మిక హక్కులు కాలరాసిందని విమర్శించారు. కార్మిక చట్టాల రద్దుతో కనీస వేతనం, సమ్మె హక్కులు రద్దు అవుతాయన్నారు. దీంతో పెట్టుబడిదారులు కార్మికుల శక్తిని మరింత దోచుకోవడానికి మోదీ అవకాశం కల్పించారన్నారరు. సిఐటియు జిల్లా నాయకులు ఏర్పుల యాదయ్య, యూనియన్ నాయకులు ఊరిపక్క లింగయ్య, వెంకటయ్య, నక్క నరసింహా, గడగోటి వెంకటేష్, పెరుమాళ్ల మంజుల, ఏర్పుల సావిత్రి, చెల్లమల్ల మాధవి, పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు

*చండూరు రూరల్, నవంబర్ 20 ప్రభాతవార్త*

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం కార్తీక మాస వన భోజన కార్యక్రమాన్ని స్ఫూర్తి స్కూల్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు వెలుగు రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్పర్స న్ తోకల చంద్రకళ వెంకన్న కార్తీక మాస వనభోజన విశిష్టత గురించి వివరించారు. ముదిరాజ్ బంధువులందరూపెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పట్టణ యువత కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గండూరి నగేష్, సంగీపు పాండు, నక్కపోతు సురేష్, కారింగు రామ్మూర్తి, బొమ్మరగోని వెంకటేశం, నక్కపోతు ముత్తయ్య, బొమ్మకంటి శ్రీను, దొ ంతరగోని మహేష్, బొమ్మరగోని సైదులు, గండూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గీత పనివారల సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

*మర్రిగూడ, నవంబర్ 20 ప్రభాతవార్త*

డిసెంబర్ 9, 10 తేదీలలో పీర్జాదిగూడలో నిర్వహించే గీత పనివారల సంఘం రాష్ట్ర ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు బొడిగె సైదులుగౌడ్ పిలుపునిచ్చారు. కేంద్రంలోని గీత కార్మిక వృత్తి ఫించన్ రూ. 5 వేలు ఇవ్వాలని, , ప్రతి సొసైటీకి ఐదెకరాల భూమి ఇవ్వాలని, అర్హులైన గీత కార్మికులకు గుర్తింపు కార్డులు వెంటనే మంజూరు చేయాలని, డిమాండ్ చేశారు.క్డి, కలభిక్షమయ్య, కృష్ణయ్య,

# సాంస్కృతిక కళాకారులు పాటలకే పరిమితం కావద్దు

**- ప్రజా హక్కుల సాధన కోసం ఉద్యమించాలి**

**- అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య ముగింపు సభలో తిరుమల రావు**

*మహబూబాబాద్, నవంబర్ 20, ప్రభాతవార్త:*

భూమి కోసం, భుక్తి కోసం శ్రామికుల హక్కుల కోసం అరుణోదయ సాంస్కృతిక సమైఖ్య ఉద్యమాల బాట పట్టాలని పాటలకే పరిమితం కాకుండా హక్కుల సాధన కోసం శ్రమించాలని ప్రొ౹౹ జయధీర్ తిరుమల రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గంగపుత్ర భవనంలోఅరుణోదయ సాంస్కృతిక సమైఖ్య రాష్ట్ర 6వ మహాసభలు ముగింపు సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సమాజంలో కళల ద్వారానే ప్రజలను చైతన్యపరచాలని, సాంస్కృతిక కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కులానికి పునాదులను పెకిలి వేయాలని ప్రనజలను దోచుకొని దోపిడి చేస్తున్న పాలకులపై తిరగబడాలన్నారు. సాంస్కృతిక విప్లవంతో మనమందరము భాగస్వాములు కావాలని సాంస్కృతిక చరిత్ర నిర్మాణం చేయడం కోసం కంకణ బద్దులై ముందుకు పోవాలని కోరారు. కేంద్రంలో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురాగా సంవత్సరం కాలంలో ఉద్యమాలు చేపట్టగా విరమించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. కోటేశ్వరరావు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు చింత రమేష్, రాజశేఖర్, దాసన్న, ఉదయ్ గిరి, సైదులు, చిరంజీవి, రాజన్న, మల్లయ్య, బానోత్ కిషన్, శ్రీకాంత్, అబ్దుల్, పివోడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆవునూరి మధు, ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, బండారు ఐలయ్య, పెనుక వెంకన్న, సక్రు, హలావత్ లింగ్యానాయక్, ఎస్‌కె. బాబు, ఆలకుంట్ల సాయిలు, పాల్గొన్నారు.



# మానకొండూర్ ఎమ్మెల్యే సాంస్కృతిక చైర్మన్ రసమయి బాలకిషన్‌పై దాడి చెయ్యడం సిగ్గు చేటు

**- సినీ గేయ రచయిత గిద్దె రాం నర్సయ్య**

*తొర్రూరు, నవంబర్ 20, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సాధనలో స్వరాష్ట్రం కోసం పోరాటం చేసి మొదటి సారిగా ఎమ్మెల్యేగా గెలుపొంది పాటను అసెంబ్లీలో వినిపించిన గాయకుడు, ప్రజా నాయకుడు మానకొండూర్ ఎమ్మెల్యే సాంస్కృతిక చైర్మన్ రసమయి బాలకిషన్‌పై దాడిచేయడం సిగ్గు చేటు అని సినీ గేయ రచయిత గిద్దె రాం నర్సయ్య అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో



ఆయన మాట్లాడుతూ ఒక కళాకారుడు దళితుడు ఉన్నత స్థాయిలో ఉండడం చూసి ఓర్వలేని దద్దమ్మలే ఈ అరాచకానికి ఒడిగట్టిన దుర్మార్గులను వెంటనే శిక్షించాలని కోరారు. అనంతరం రసమయి బాలకిషన్‌పై జరిగిన దాడిని అమానుషంగా భివిస్తూ వారికి మా పూర్తి మద్దతు తెలియచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్య, ఐలేష్, సత్యనారాయణ, యుగేందర్, కుమార స్వామి, రవీందర్, యాదయ్య, జిల్లా కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుకూలీ సంఘం మహాసభలను జయప్రదం చేయాలి

*మరిపెడ, నవంబర్ 20, ప్రభాతవార్త:*

తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర 2వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి



కందాల రమేష్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27, 28, 29 తేదీలలో నల్గొండ జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై మహాసభలను నిర్వహిస్తున్నారు. జిల్లా నలుమూలల నుండి అత్యధికంగా రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె. మౌలానా, బద్య, లింగయ్య, రమేష్, వీరన్న, అశోక్, శంకర్, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో సమర్ధవంతమైన అభ్యర్ధిని ఎంపిక చేయాలి

**- పిసిసి అధ్యక్షులను కోరిన నాయకులు**

*పెదవంగర, నవంబర్ 20, ప్రభాతవార్త:*

పాలకుర్తి నియోజకవర్గంలో గ్రామ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ ప్రజలలో బలంగా ఉందని ఇలాంటి సమయంలో నియోజక వర్గంలో సమర్ధవంతమైన అభ్యర్ధిని నియమించాలని ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు హైద్రాబాద్‌లోని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎదురించే నాయకుడిని ఎంపిక చేస్తే గెలుపు సాధ్యమవుతుందని కోరడం జరిగిందని తెలిపారు. కలిసిన వారిలో వివిధ మండలాల అధ్యక్షులు జక్కుల రాంరెడ్డి, ముద్దసాని సురేష్, మచ్చర్ల ప్రభాకర్, సురేష్ నాయక్, పెద్ద కృష్ణమూర్తి, గిరిగాని కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**- సొసైటీ బ్యాంకు చైర్మన్ సంపెట రాములు**

*నర్సింహులపేట, నవంబర్ 20, ప్రభాతవార్త:*

రైతు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని సహకార సంఘం సొసైటీ బ్యాంకు చైర్మన్ సంపెట



రాములు గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని నర్సింహులపేట, పెద్ద నాగారం గ్రామాలలో సొసైటీ ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు పంట పెట్టుబడి సహాయం, పండించిన పంటకు మద్దతు ధర, రైతు అకాలంగా మరణిస్తే ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు. పంట భీమా, ఉచితవిద్యుత్ రైతులకు అన్ని వసతులు కల్పించి రైతు పక్షపాతి కేసీఆర్ ప్రభుత్వమన్నారు. రైతు పంటను మధ్యదళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలని, కాంటాలైన వారం రోజులలో వారి ఖాతాల్లో నగదును జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టేకుల యాదగిరి రెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ బొబ్బ సంజీవ రెడ్డి, నాయకులు వేముల విజయ్, గౌని భిక్షం, రవీందర్ రెడ్డి, గోపా నాయక్, ప్రభాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ కర్ల నాగన్న, రామిరెడ్డి, జగదీష్, వంశీ నాయక్, ఆర్‌ఐ సైదులు, సొసైటీ సిబ్బంది, పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూం కాలనీ నూతన కమిటీ ఎన్నిక

*మరిపెడ, నవంబర్ 20, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీ శివారులో ఉన్న 40 ప్రభుత్వ డబుల్ బెడ్‌రూం కాలనీలో 5వ వార్డు కౌన్సిలర్ గౌరవాధ్యక్షులు పానుగోతు సుజాత వెంకన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు సయ్యద్ లతీఫ్, ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీరాములు రాములు, కోశాధికారి గంధశిరి యాదగిరి, సహాయ కార్యదర్శులు బోడ నాగేందర్, వెంకన్న, రెడ్యాలను ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా లతీఫ్ మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే రెడ్యానాయక్, గుడిపుడి నవీన్‌రావు సహాయ సహ కారంతో కాలనీ వాసుల అండదండలతో నా వంతు కృషి చేస్తానన్నారు.



# ఘనంగా ఆర్యవైశ్యుల కార్తిక వనసమారాధన

*గార్ల, నవంబర్20 ప్రభాతవార్త:*

మండల ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో మండల పరిధిలోని ఆర్యవైశ్యులు ప్రతి యేటా లాగానే కార్తికమాసాన్ని పురష్కరించుకొని ఆదివారం మర్రిగూడెం సమీపంలోని శ్రీభూదేవి శ్రీదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో ఆర్యవైశ్య కుటుంబాలు చిన్నపెద్దా ఆత్మీయంగా కలుసుకొని సహపంక్తి భోజనాలు చేసి వనసమారాధన ఆత్మీయంగా ఘనంగా నిర్వహించారు. తొలుత సంఘం సభ్యులు ఉసిరిచెట్టుకు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించి, అనంతరం స్వామివారి ఆలయ కళ్యాణ మండపంలో 16జంటలు పీటల మీదకూర్చోని శ్రీసత్యనారాయణ స్వామికి భక్తిశ్రద్దలతో వ్రతం నిర్వహించారు. ఈసందర్బంగా సంఘం అద్యక్షులు అత్తులూరి సత్యనారాయణ మాట్లాడుతు వ్యాపారం, తదితర సమస్యలతో ఉరుకులు పరుగుల జీవితంలో యేడాదికి ఒక్కరోజు అన్నికుటుంబాలు కలిసి ఇష్టసహపంక్తి భోజనం చేయాలనే సదుద్దేశ్యంతో గత26 సంవత్సరాలుగా ప్రతియేటా కార్తిక మాసంలో సంఘం ఆద్వర్యంలో కార్తికవన భోజనాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని, అందులో భాగంగా స్వామివారి ఆలయ ఆవరణంలో అందరం ఆత్మీయంగా కలుసుకొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం, శ్రీసత్యనారాయణ స్వామికి వ్రతం నిర్వహించి ప్రసాదాలు స్వీకరించడం జరిగిందని పెర్కోన్నారు. అన్నికుటుంబాలు ఆత్మీయంగా పలకరించుకొని మంచిచెడులు బాధలు, సంతోషాలను పంచుకొని సంబురాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు పెద్దలకు శాలువాలతో ఆత్మీయంగా సన్మానం బహుకరణాలు ఇచ్చి గౌరవించి అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పుల్లఖండం రమేష్‌బాబు, రాంబాబు, ప్రధాన కార్యదర్శి కనకశేఖరం, శ్రీనివాస్, శ్రీనివాస్‌గుప్త, పుల్లఖండం వేణుమాధవ్ దంపతులు, అత్తులూరి భాస్కర్ దంపతులు, అత్తులూరి సత్యనారాయణ రమాదేవి, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత, సుధర్శన్‌రావు దంపతులు, సతీష్ దంపతులు, విద్యాసాగర్ దంపతులు, కొదుమూరి రాకేష్ దంపతులు, మిట్టపల్లికామేష్ దంపతులు, పబ్బిశెట్టి రంగారావు దంపతులు, అత్తులూరి భాస్కర్ దంపతులు, పిల్లలు, పెద్దలు, తదితరులున్నారు.



# డ్రైనేజి సమస్యల తీర్చాలని ఎమ్మెల్యేకు వినతి

*భువనగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త :*



స్థానిక హౌసింగ్ బోర్డు అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సమస్యను తీర్చాలని స్థానిక వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆదివారం ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సమస్యల వల్ల కాలనీ ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతూ కాలం గడుపుతున్నారని, ప్రతి నిత్యం నీరు బెడ్ రూమ్ మరియు వంటగదిలోకి వస్తుందని పేర్కొన్నారు. తక్షణమే కాలనీకి అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సమస్యను తీర్చడం కొరకు రూ.2 కోట్లు నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తాను ప్రత్యక్షంగా హౌజింగ్ బోర్డు కాలనీలో పర్యటించి సమస్యను తెలుసుకుంటానని, డ్రైనేజి నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, మాటూరి బాలేశ్వర్, ఎండి. షరీఫ్, శామ్, బింగి నరేష్, వంశి, సాయి, డాక్టర్ బషీర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# 108 సేవల నాణ్యతా ప్రమాణాల తనిఖీ

*భువనగిరి, నవంబర్ 20 ప్రభాతవార్త :*




108 సేవల నాణ్యతా ప్రమాణాల తనిఖీ నిమిత్తం ప్రభుత్వ నాణ్యతా ప్రమాణాల అధికారి భరత్‌రెడ్డి భువనగిరి 108 అంబులెన్స్‌ను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలు 108 సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భువనగిరి 108 సిబ్బంది ప్రతీరోజు ఆరు నుండి 8 అత్యవసర కేసులు తరలిస్తున్నారని తెలియజేశారు. ప్రజలకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీరుద్దిన్, ఈఎంఈ మహేష్, ఈఎంపి సాలయ్య, విష్ణుమోహన్‌రెడ్డి, పైలెట్ అనీల్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*మోత్కూర్, నవంబర్ 20 ప్రభాతవార్త :*



మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పూర్వ ఉపాధ్యాయులు కల్వల ప్రకాష్ రాయుడు, కొండల రెడ్డి, విఠలాచారి, సిరిపురం నర్సయ్య, యాదగిరి, లక్ష్మి మేడమ్ లను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండ నర్సిరెడ్డి, పాజికంటి మల్లేశం, ఎడ్ల శ్రీను, బయ్యాని రాజు, కాంబోజు బాను ప్రకాష్, బిరుదు శ్రీను, మత్స్యగిరి శ్రీనివాస్‌రెడ్డి, సోమ నరేందర్, సోమ వెంకన్న, శ్రీదేవి, గీత, జ్యోతి, ఉమారాణి, మదు,రాంబాబు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక ఆకాశ దీపోత్సవం

*మేళ్ళచెరువు నవంబర్ 20 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో, శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం కార్తీక ఆకాశ దీపోత్సవములు, దీపప్రార్ధనలు, అభిషేకములు, హారతులు, భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయ శర్మ, నరగిరినాధుని నర్సింహాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేయాలి

*భువనగిరి టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త :*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేయాలని, ఐసిడిఎస్‌కు కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని, అంగన్‌వాడీలకు గ్రాట్యూటి ఇవ్వాలని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాలోని సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభల సందర్భంగా రాయగిరిలో లింగబసవ ఫంక్షన్ హాల్ నుండి సోమరాధాకృష్ణ ఫంక్షన్ హాల్ వరకు బారీ ర్యాలీ నిర్వహించి, బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా పాలడుగు బాస్కర్ పాల్గొని మాట్లా డుతూ సుప్రీం కోర్టు, కాగ్ నివేధిక, ఐసిడఎస్‌ను కొనసాగించాలని చెప్పినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం దానిని పెడచెవిన పెట్టి



ఐసిడిఎస్‌ని ఎత్తివేసే కుట్రచుస్తుందని విమర్శించారు. 1972 గ్రాడ్యూటి చట్టం అంగన్వాడీలకు వర్తిస్తుందని సుప్రీం కోర్టు చెపిందని తెలిపారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి మాట్లాడుతూ అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ఐసిడెస్‌ను మూసివేయాలని కుట్రతో నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకు వచ్చి అంగన్వాడి సెంటర్లను ఇబ్బంది పెట్టే విధంగా ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. పెరుగుతున్న ధరలతో సమానంగా అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని, ఐసిడిఎస్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, ప్రభుత్వ శాఖగా గుర్తించి ప్రయి వేటీకరణ ఆపాలని, అంగన్వాడీ టీచర్లను ఆయాలను పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సిఐ టియు అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి మల్లేశం, అంగన్వాడి యూనియన్ జిల్లా అద్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న, సిల్వేరు రమా కుమారి, నాయకులు దోనూరి నర్సిరెడ్డి, ఎండి.పాషా, మామిడి వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకత్వం పోతరాజు జహంగీర్, మంచాల మధు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు

*వలిగొండ, నవంబర్ 20 ప్రభాతవార్త :*

పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని నాగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడి భవనాలు ప్రారంభించారు. సిడిపిఓ నిధులు రూ.15 లక్షలతో సిసి రోడ్డు, అండర్ గ్రౌండ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా నూతనంగా తలపెట్టిన యూత్ బిల్డింగ్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజాలు, ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా గ్రామీణ అభివృద్ధికి సహకరించాలన్నారు. రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాగ్యమ్మ కుటుంబానికి రూ.50 వేలు అందించారు. అనంతరం వెల్వర్తి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు తక్కెల్ల సంజీవ మృతిచెందగా ఆయన వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్‌రాజ్, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపిపి బాతరాజు ఉమా బాల్‌నర్సింహ, స్థానిక సర్పంచ్ తీగల కిష్టయ్య, ఎంపిటిసి



బెలిదె సునితా నాగేశ్వర్, మత్స్యగిరిగుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, మధర్‌డైరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్‌రెడ్డి, మాజి జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, ఎంపిడిఓ లెంకల గీతారెడ్డి, పిఆర్ఏఈ సుగునాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం

*భువనగిరి టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త :*

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు జడల అమరేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జెడ్పిచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా గ్రంథాలయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఉద్యోగాల నియామకాల నోటిఫికేషన్‌లను దృష్టిలో ఉంచుకుని నిరుద్యోగులు గ్రంథాలయాలను ఉపయోగించు కోవాలన్నారు. ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడి మాట్లాడుతూ గ్రంథాలయాలు పుస్తక బాండాగారాలు అని వీటిని ప్రతీ ఒక్కరూ విని యోగించుకోవాలన్నారు. డిఈఓ నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయా లను చదివే ఆలయాలుగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో



జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య, మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, ఎంపిపి నరాల నిర మ్మల వెంకటస్వామి, ఉద్యోగుల జేఏసి చైర్మన్ మందడి ఉపెందర్ రెడ్డి, బిఎస్‌పి నాయకులు బట్టు రాంచంద్రయ్య, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.సుదీర్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, గ్రంథ పాలకులు టి.మదుసూదన్‌రెడ్డి, ఉద్యోగులు రుకెందర్, జంపయ్య, కావ్య, అంజనేయులు, శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలు పరిశీలించారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడుతున్నాం

*భువనగిరి టౌన్, నవంబర్ 20 ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రయోజనాలు, జర్నలిస్టుల నిజమైన ప్రయోజనాలు కాపడడంతో పాటు జర్నలిస్టుల సంక్షేమం కృషి చేస్తున్నది టియుడబ్ల్యూజె హెచ్143 సంఘం అని ప్రెస్ అకాడమీ చైర్మన్ సంఘ వ్యవస్థాపక అద్యక్షులు అల్లం నారాయణ పేర్కొన్నారు. ఆదివారం భువనగిరి పట్టణంలోని షాదిఖానా హాల్‌లో టియుడబ్ల్యూజె హెచ్143 సంఘంలో చేరికలు, సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రెస్ అకాడమీక్ చైర్మన్ నారాయణ సమక్ష్యంలో వివిద యూనియన్‌లకు చెందిన నాయకులు చేరారు. టియుడబ్ల్యూజె నిర్వహిస్తున్న పోరాటాలు, సంక్షేమ కార్యక్రమాల వల్లనే దేశంలోని జర్నలిస్టులందరికీ న్యాయం జరిగిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకై జరిగిన పోరాటాల్లో ముందుండి నడిచిందని, పోరాట వారసత్వం కలిగిన తమ సంఘం తెలంగాణ ఏర్పడిన తర్వాత జర్నలిస్టుల సంక్షేమం కోసం అమలు చేసిన కార్యక్రమాలు, సమస్యల పరిష్కారం కోసం చేసిన ఉద్యమాల గురించి



సుదీర్ఘంగా వివరించారు. చిన్న పత్రికలను కరోనా ఆర్థికంగా కుంగదీసిందని, దీనికి తోడు ప్రకటనలు ఇవ్వకపోవడం వల్ల మరింత సంక్షభంలోకి వెళ్లినాయన్నారు. 480 పత్రికలకు ప్రభుత్వం నుండి ప్రకటనలు ఇప్పించి ఆర్థికంగా చేయుతనందించామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుసి సాగర్, టెంజు రాష్ట్ర అధ్యక్షులు ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శి రమణకుమార్, టియుడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు బాస్కర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జూకంటి అరుణ్, రాష్ట్ర కమిటి సభ్యులు ఖాజా జాన్సన్, సున్నం నర్సింహ తదితరులు పాల్గొన్నారు.